17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 14 సెప్టెంబర్ 2024 | పేజీలు 13

### జాబ్ మేళాను
# షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్ :**
జిల్లాలో జాబ్ మేళా ను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కోర్టు రోడ్డు లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయమును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది వివరాలను, వారు చేసే పనులను, వారుచేసే కార్యక్రమాలను పరిశీలించారు. అప్రెంటిషిప్ యాక్ట్ ఇంప్లిమెంటేషన్ జరగాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సమన్వయంతో అప్రెంటిషిప్ యాక్ట్ ద్వారా ప్రైవేట్ కంపెనీల వారితో సంప్రదించి యువతకి అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళాలను ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. సంకల్ప పథకం కింద వచ్చే నిధులను సరైన పద్ధతిలో వినియోగించుటకు ప్రణాళికలు

మిగతా 2లో

### 12 సంవత్సరాలుగా
# ఒకే చోట విధులు...

**ఏ ప్రభుత్వ శాఖలో లేని వింత పోకడ...**

**అనంతపురం ఎంఈ ఓ పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు..**

**పామిడి, నార్పల మండల విద్యాధికారుల పై వ్యతిరేకత..**




# ఆ ముగ్గురు కదలరు..

ఏ ప్రభుత్వ శాఖలో లేని వింత పోకడ విద్య శాఖలో కనిపిస్తోంది. ఏడాది కాలం కూడా ముగియకముందే అనంతపురం జిల్లాకు ముగ్గురు ఎస్పీలు అలా వచ్చి ఇలా బదిలీపై వెళ్లారు. ఎందరో జిల్లా మండల అధికారులు మూడు నుంచి ఐదు సంవత్సరాలు లోపు బదిలీలపై వెళ్తుంటారు. ప్రభుత్వ అధికారులకు ఉద్యోగులకు స్థానచలనం సహజం. అయితే అనంతపురం జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు మాత్రం ఏళ్ల తరబడి పాతుకు పోయారు.

**అనంతపురం విద్య మేజర్న్యూస్**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పుష్కర కాలానికి పైగా అంటే 12 సంవత్సరాలుగా ఒకే చోట అధికారి విధులు నిర్వర్తిస్తున్నాడు అంటే అతిశయోక్తి కాదు. అనంతపురం జిల్లా కేంద్రం ఎంఈఓ గా వెంకటస్వామి గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఆయన బాటలోనే నార్పల ఎంఈఓ కృష్ణయ్య, పామిడి ఎంఈఓ జయ నాయక్ లు 12 సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. బదిలీల భయం లేకపోవడంతో మండల విద్యాశాఖ అధికారులు ఎక్కడికక్కడ చెలరేగిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి ముఖ్యంగా అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కోకొలలు. అలాగే పామిడి పట్టణం తోపాటు మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థలు అధికంగా ఉన్నాయి. ఇలాంటి అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అధికారులు ఏళ్ల తరబడి పాతుకు పోవడం తో వారిపై అవినీతి ఆరోపణలు అధికంగా వస్తున్నాయి. నార్పల విద్యాశాఖ అధికారి కూడా 12 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఉపాధ్యాయుల పట్ల కూడా కొందరు దురుసుగా వ్యవహరిస్తున్నట్లు ఉపాధ్యాయ వర్గాలు వాపోతున్నాయి. ఇన్నేసి సంవత్సరాలు మండల విద్యాధికారులను బదిలీ చేయకపోవడం పట్ల కూడా కొందరు ఉపాధ్యాయులు విస్మయం వ్యక్తం

మిగతా 3లో



### ప్రజా సమస్య పరిష్కారం
# శాశ్వతంగా ఉండాలి
### -గ్రామ సభలో పాల్గొన్న జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రజా సమస్య పరిష్కారం శాశ్వతంగా ఉండాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అధికారులతో అన్నారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ఆదేశించడం మేరకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ముందడుగు వేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఏర్పాటుచేసిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. బోడాయి పల్లి, వెలమకూరు, ఆలూరు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ మన గ్రామాన్ని మనం అభివృద్ధి చేసుకోవడం కోసం నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. దీంతో ప్రజల నుంచి మురుగునీటి కాలువలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ఆయన స్పందిస్తూ పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని ప్రజలకు

మిగతా 2లో

### గ్రామాల అభివృద్ధే
### టిడిపి ప్రభుత్వ లక్ష్యం - మంత్రి ఎస్.సవిత

08




## ధర్మవరం మున్సిపాలిటీలో
# సై సయ్యారే!!

- ఆ అధికారిని తెచ్చుకోవడం వెనుక భారీ డీల్?
- వైసిపి హయాంలో రూ. 40 కోట్లు కాంట్రాక్టు బిల్లులు పెండింగ్
- పెండింగ్ బిల్లులు త్వరగా పొందేందుకు...
- అనంత కేంద్రంగా ఓ జాతీయ పార్టీ తో వైసిపి కుమ్మక్కు రాజకీయం
- రూ. 50 లక్షలు దాకా చేతులు మారడానికి ఒప్పందం?
- డీల్ కుదర్చడంలో 'సంధి' కీలక పాత్ర




**ధర్మవరం మేజర్ న్యూస్:**

ధర్మవరం మున్సిపాలిటీ ఇటీవల వివాదాలకు కేంద్రబిందువుగా మారుతోంది. ఇక్కడ అధికార యంత్రాంగంలో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది. ఎన్డీఏ కూటమిలో నెలకొన్న పొర పచ్చాలే మున్సిపాలిటీలోని అధికార యంత్రాంగానికి కలిసి వచ్చే అంశంగా మారుతోంది.

> గత ప్రభుత్వం హయాంలో నియమితులైన అధికారులు సిబ్బంది ప్రభుత్వం మారగానే మనము బదిలీ కాక తప్పదని భావించిన ఉన్నత స్థాయి అధికారులు భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొట్టారు అనే విమర్శలు సర్వత్రా వినిపించాయి.

దీంతో అభివృద్ధి పనులకు చిల్లి గవ్వ కూడా ఖజానా లో లేని పరిస్థితి ఏర్పడిందని అక్కడ పనిచేసే సాధారణ ఉద్యోగులే వాపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇటువంటి పరిస్థితులు నీతి, నిజాయితీ అధికారులను నియమించి

03 పేజీలో

## 20న రాప్తాడు మండల స్థాయి ఎస్. జి. ఎఫ్ సెలెక్షన్స్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, అండర్ 17 మండల స్థాయి క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడు లో ఈనెల 20న నిర్వహించనున్నారు. మండల స్థాయిలో ఖోఖో,వాలీబాల్, కబడ్డీ,చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్,యోగ క్రీడాపోటీలు ఎంపికలు జరుగుతాయని కావున రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,మోడల్ స్కూల్,కె.జి.బి.వి, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాల ల విద్యార్థులు పాల్గొనవచ్చు 14సం.లోపు విభాగంలో 1-1-2011 తర్వాత, 17సం విభాగంలో 1-1-2006 తర్వాత జన్మించిన వారు అర్హులని, పాల్గొనదలచిన వారు పాఠశాలనుంది జనన ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటల లోపు హాజరు కావాలని ఎస్. జి. ఎఫ్ మండల కన్వీనర్ లు ఎన్.కేశవ మూర్తి, బి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## ప్రజా సమస్య పరిష్కారం శాశ్వతంగా ఉండాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

హామీ ఇచ్చారు. ఆయన అధికారులతో మాట్లాడుతూ,గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారంగా ఉండాలని సమస్యలు పునరావతం కాకూడదనిచర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

### అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

గ్రామ పర్యటనలో భాగంగా బోడేపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పిల్లలకు అమలు చేయు విధానాన్ని అంగన్వాడి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఎదుగుదలకు మంచి పౌష్టికాహారం అందించాలని అంగన్వాడికి ఇబ్బందిని ఆదేశించారు. అనంతరం పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగారావు, మండల విద్యాశాఖ అధికారి నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఐజయ్య,ఈఓఆర్డి. జిలాన్ భాష, సచివాలయ సిబ్బంది, మరియు టిడిపి నాయకులు, జనసేన, బిజెపి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా ఎంకే చౌదరి ఏకీగ్రీవం



**గుత్తి, మేజర్ న్యూస్** : పట్టణ టిడిపి అద్యుక్షులు యం.కే చౌదరి ఏకీగ్రీవం గా ఎన్నుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన సోదరుడు గుమ్మనూరు నారాయణ అద్వర్యంలో శుక్రవారం స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలోఎన్నికలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు యంకే చౌదరి కి మద్దత్తు తెలుపగా యంకే చౌదరిని పట్టణ అధ్యక్షులు నియమించారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యంకే చౌదరికి ఎమ్మెల్యే జయరాం, గుమ్మనూరు నారాయణ శాలువతో సత్కరించి అభినందిచారు. అనంతపురం పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి మట్లాడుతూ తమ పై నమ్మకం తో నాకు పట్టణ అద్యుక్షులు బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే జయరాం అన్నకు, నారాయణ కు టిడిపి నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. చికెన్ శీనా, ప్రతాప్, కరిడికొండ సూరి, కోనంకి కృష్ణ, మండల కన్వీనర్ బర్థివలి, గోవర్ధన్ గౌడ్, తిమ్మప్పతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేకరించిన విరాళాలు జాయింట్ కలెక్టర్‌కు అందజేత

**అనంతపురం మేజర్ న్యూస్** : ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస వాలంటీర్ల సేకరించిన విరాళం రూ. 65,123 ను రూపాయల డిడి ని ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట తీసి దాన్ని కళ్యాణదుర్గం ఆర్డీవో డాక్టర్ రాణి సుష్మిత ద్వారా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కు బుధవారం అందజేశారు. కళ్యాణదుర్గంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆంధ్రప్రదేశ్లోని వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఏడు రోజులు పాటు సేకరించిన విరాళాలు శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.జయరామ రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. ఐదు బృందాలుగా ఏర్పడి ఏడు రోజులు పాటు రోజుకు ఒక గంట చొప్పున ఎన్ ఎస్ ఎస్ పి ఓ డాక్టర్ కే. శ్రీధర్ ఆధ్వర్యంలో సాయి, నవీన్, శ్రీలత, పురుషోత్తం, సోనియా బృందాలు మొదటి రోజున ప్రభుత్వ కార్యాలయాలు,రెండవ రోజున పోలీసు శాఖ, జైలు, కోర్టు పరిసరాలు,మూడవరోజు మార్కెట్ యార్డ్ పరిసరాలు, ఉచిత డిఎస్సి శిబిరం,నాలుగవ రోజు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు,ఐదవ రోజు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు, ఆరవ రోజు ఆర్టీసీ,ప్రైవేట్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో,ఏడవ రోజు పట్టణంలోని షాపులలో విరాళాలు సేకరించారు. ఈ విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి డిడి తీసి జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ పి ఓ లు డా. కె శ్రీధర్, డా. కె.రవిశంకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాయిరాం, మల్లి, కార్తీక్, గోవర్ధన్ పాల్గొన్నారు.





## నియోజకవర్గ అభివృద్ధికి కృషి

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి, మేజర్ న్యూస్** : గుంతకల్లు నియోజకవర్గంలో గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల అభివృద్ధికి కృషి చేస్తానని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఎమ్మెల్యే తల్లి శారధమ్మ, గుమ్మనూరు నారాయణ స్వామి సతీమణి త్రివేణి జ్ఞాపకార్థం ఎమ్మెల్యే సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ప్రతి శుక్రవారం గర్భవతులకు ఉచిత భోజనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు యంకే చౌదరి, రమేష్ శుక్రవారం స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో నిర్వహించిన గర్భవతులకు ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి జిల్లా అద్యుక్షులు వెంకటశివుదు యాధవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భవతులకు ఉచిత బోజనం ఎర్పాటు చేయటం మంచి కార్యక్రమం అన్నారు. అంతేకాకుండా మానవాధ్యబలంతో ప్రతి శుక్రవారం గర్భవతులకు భోజనం పేట్టేందుకు మందుకు వస్తున్న వారిని అయన అభినందించారు. అంతేకాకుండా ప్రభుత్వ అసుపత్రికి బడుగు బలహీన వర్గాల పెదలకు వైద్యం అందిస్తున్న వైద్యుల సేవలు ఎనలేనివని అన్నారు. అదే విదంగా వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అసుపత్రికి లో సమస్యల ఉంటే తమ దృష్టి కి తీసుకవస్తే వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి సహకారంతో సమస్యలు పరిష్కారించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం గర్భవతులకు ఉచిత బోజనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, అసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ యల్లప్ప టిడిపి నాయకులు చికెన్ శీనా, ప్రతాప్ గోవిందు, మండల కన్వీనర్ బర్థివలి కోనంకి కృష్ణ, సర్పంచ్ లింగమయ్య, శ్రీకాంత్ చౌదరి, రవితేజ, రవి, గోవర్ధన్ గౌడ్, పల్లా సాంబశివ యాధవ్, అసుపత్రి సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఐ రాజశేఖర్ రెడ్డి కి ఘన సన్మానం

**పామిడి. మేజర్ న్యూస్** : మండల సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన రాజశేఖర్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వైఎస్ఆర్సీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి గారు, ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి గారు, బుల్లు వెంకటరామిరెడ్డి గారు, రామచంద్ర రెడ్డి గారు, ఈశ్వర్ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, మైనార్టీ నాయకులు, ఎర్ర గౌస్, తుల్లా, రజాక్, మధుకర్ భాష, అన్వర్ ఖాన్, కొత్తపల్లి శంకర్ రెడ్డి, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు ములి నాగేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అనుపల్లి నారాయణస్వామి, రామ్మోహన్ రెడ్డి,నరసింహ,గజనంపల్లి రమేష్, కృష్ణారెడ్డి, మీసాలు రామచంద్ర, ఎమ్మార్పీఎస్ ఓబులేసు, ఎస్సీ సెల్ శివరాథోడ్, కౌన్సిలర్ రాజు,గొర్ల సుంకన్న, మండల సుధాకర, బబ్లు, రామాంజి,పుల్లా సురేంద్ర,నాగేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి కార్డ్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'మినాద్-ఉన్-నబి' పండుగను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : గుంతకల్లు పట్టణంలోని మోమీనాబాద్ మస్జిద్ దగ్గర లేట్ హాజీ గుజిరి మీరామోదిన్ సాబ్ అండ్ ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో మీలాద్-ఉన్-నబి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిని ఆహ్వానించడంతో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫాతిహా కానీ జరిపి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కుల మతాలకు పార్టీలకు అతీతంగా అందరూ హాజరై ఈ కార్యక్రమంను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, బిఎస్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుజరి మహమ్మద్ ఖాజా, మాజీ కౌన్సిలర్ గుత్తి యాస్మిన్, హాజీ ఖలీల్ సాబ్, గుజిరి ఎజాస్, గుజిరి నూర్ భాష, గుజిరి జిలాన్ భాష, వి రహమతుల్లా, ముస్లిం మైనారిటీ సోదరులు మరియు పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

తయారు చేయాలన్నారు. జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించే విధంగా చూడాలన్నారు. పదో తరగతి తర్వాత ఇలాంటి కోర్సులు చేయాలని పిపిటిని తయారు చేయాలని యంగ్ ప్రొసెసర్ ను ఆదేశించారు. ప్రతి స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్,ఎస్టీ, ఎస్సీ, బిసి, హాస్టల్స్ నందు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు, జాబ్ మేళాలు, విద్యార్థులలో కోర్సులపై అవగాహన కల్పించే విధంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి,ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ వారు సమన్వయం చేసుకొని జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు ఉపాధి మరియు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చూడాలని, రాష్ట్రంలో అనంతపురం జిల్లా నందు ఎక్కువ అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి,ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉరవకొండ రోడ్డు యువత వినాయక నిమజ్జనం



**కనేకల్లు మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రం లోని ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వినాయక ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఈ విఘ్నేశ్వర స్వామిని ట్రాక్టర్ పై అలంకరించి డీజే సౌండ్ సిస్టం తో ఉరవకొండ రోడ్డు అంతా మార్మోగింది. ఈ సందర్భంగా ఉదయాన్నే వివిధ పూజలు నిర్వహించి ప్రసాదాన్ని వినియోగించారు. ఉరవకొండ రోడ్డు నుంచి హాస్పిటల్ మీదగా కింది గిరి నుండి మెయిన్ బజార్, రామనగర్ మీదుగా హెచ్ ఎల్ సి ఎగువ కాలంలోకి శ్రీ వినాయక స్వామిని నిమజ్జనం గావించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## వైఎస్ఆర్సిపి నాయకుడు గుండెపోటుతో మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాలి ఆంజనేయులు (65) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణ దుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ ఎంపీ తలారిరంగయ్య మరియు ఎమ్మెల్సీ శివరామి రెడ్డి, పార్టీ మండల నాయకులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులు భార్య లక్ష్మీదేవిని, కూతుర్లను మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ పరామర్శించారు.

# పామిడి ప్రజల దాతృత్వం అమోఘం వరద బాధితులకు విరాళాల వెల్లువ

### పామిడిలో రూ. ఒక లక్ష

### రూ. 5లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి వరదలు వచ్చినా పామిడి ప్రజల దాతృత్వం అమోఘమని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కొనియాడారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు, నగదు, దుస్తులు తరలించేందుకు జెం డాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని ప్రజలు మానవతామూర్తులన్నారు. ఎక్కడ ఎలాంటి విపత్తులు జరిగినా వారిని ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. బాధితులకు దుసు లు, నిత్యవసర సరుకులు, నగదు అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పామిడి మండల ప్రజలు రూ. లక్ష నగదుతో పాటు దాదాపు 500 క్వింటాళ్ల బియ్యం, వంటనూనె, దుస్తులు అందజేయడం ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తల మానవత్వంకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, గుత్తి మండల ఇంఛార్జ్ గుమ్మనూరు నారాయణ, టీడీపీ నాయకులు దాసరి లక్ష్మీకాంతమ్మ, బొల్లు శ్రీనివాసరెడ్డి, ఆర్ఆర్ రమేష్, కుమార్, మోహన్ కృష్ణ, రంగనాయకులు, గోపాల్, బాబా, ఆనంద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మున్సిపాలిటీలో

# సయ్యారే సై!!

▸▸ మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా గాడిన పెట్టాల్సిన అవసరం ఎన్డీఏ కుటుంబ పైనే ఉంది. అయితే కూటమిలోని ఓ పార్టీ తెర వెనుక వైసీపీతో కుమ్మక్కై పలు అంశాలపై డీల్ కుదుర్చుకున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలో వైసిపి తో అంట కాగి వారి అడుగులకు మడుగు లోత్తుతూ అప్పటి ప్రతిపక్ష పార్టీ టిడిపి పై తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన అధికారిని తిరిగి తీసుకురావడం వెనుక భారీ ఎత్తున డీల్ కుదిరింది అన్న విమర్శలు మునిసిపాలిటీ వర్గాల ద్వారానే తెలుస్తోంది. ధర్మవరం మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న బిల్లులను తిరిగి పొందడం రిజర్వు స్థలాల్లో అక్రమ నిర్మాణాలను కాపాడుకోవాలని ఉద్దేశంతో వైసిపి లని కొందరు వ్యక్తులు ఎన్డీఏ కూటమిలోని ఓ పార్టీతో కుమ్మక్కై గతంలో పనిచేసిన అధికారిని తిరిగి నియమించుకోవడంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. మున్సిపాలిటీ ద్వారా వైసిపి కాంట్రాక్టర్లకు రూ 40 కోట్లు దాకా బిల్లులు పెండింగ్లో ఉండగా ఆ బిల్లులన్నీ ఆ అధికారి నియామకం ద్వారా తిరిగి లబ్ధి పొందవచ్చు అన్న ముందస్తు ప్రణాళిక ప్రకారం డీలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతో రూ 50 లక్షల దాకా చేతులు మారనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### అనంత కేంద్రంగా మంత్రాంగం..

మున్సిపాలిటీలో ఆ ఉన్నతాధికారి నియామకమంతా అనంత కేంద్రంగా సంధి కుదిర్చినట్లు తెలుస్తోంది. ప్రజా ప్రతినిధి కి అత్యంత సన్నిహితుడైన ఎన్డీఏ కూటమిలోని ఆ వ్యక్తి ద్వారా అసలు కథ నడిచినట్లు సమాచారం. ఉన్నతాధికారి నియమించుకోవడం ద్వారా కొంతమేర ఆర్థిక లబ్ధితో పాటు భవిష్యత్తులో తమకు అండగా ఉంటారన్న నమ్మకంతో పార్టీ బలోపేతం పేరుతో వారి పనులు చెక్క పెట్టడానికి ఈ తతంగం నడుపుతున్నట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వంలో అంట కాగిన అధికారులతో పాటు వైసీపీలోని ఆ పార్టీకి ముదురులు అని తెలిసిన వారికి లోపాయకారి సహకారం అందిస్తున్నారన్న విమర్శలు ఎన్డీఏ కూటంలోని మరో పార్టీ వ్యక్తపరుస్తున్నట్లు సమాచారం.

### ఆ అధికారిని తెచ్చుకోవడం వెనుక డీల్ కుదిరినట్లేనా?

వివాదాస్పద అధికారిగా ముద్రపడిన వ్యక్తిని తిరిగి అధికారిగా నియమించుకోవడం వెనుక కొంతమేర డీల్ కుదిరింది అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల ఒప్పందం ప్రకారం అందరి ఆమోదం మేరకు అధికారులను నియమించుకోవాల్సి ఉంటుంది. అయితే గతంలో వైసిపి వ్యక్తిగా ముద్రపడి విమర్శలకు కేంద్ర బదువుగా మారిన ఈ అధికారిని తిరిగి తెచ్చుకోవడం చూస్తుంటే అందులో భారీ ఎత్తున ముతలబు చోటు చేసుకున్నట్లు ఎన్డీఏ కూటమిలోని కొంత వ్యక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోగానే వైసీపీకి చెందిన కొందరు అవినీతి అక్రమార్కులు తమను తాను కాపాడుకోవడం కోసం ఎన్డీఏ కూటమిలోని ఓ పార్టీ వైపు వెళుతున్నారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాలను బయటకు రాకుండా తొక్కి పెట్టాలంటే తమకు అనువైన వ్యక్తి అధికారిగా వస్తేనే అది సాధ్యమవుతుందని విషయాన్ని తెలుసుకున్న వైసీపీ నాయకులు తెర వెనుక ఉమ్మడి జిల్లా అనంతకు చెందిన ఓ పార్టీ ఉన్నత స్థాయి నాయకులతో చర్చలు జరిపి గతంలో వైసిపికి తొత్తుగా వివరించిన వ్యక్తిని తిరిగి నియామకం చేయించుకోవడంలో కీలక పాత్ర పోషించారు అన్నది పట్టణ వ్యాప్తంగా సర్వత్ర వినిపిస్తోంది.

### టిడిపిని దేవాలయంలోకి అడుగుపెట్టనీయని కమిటీ నాయకులకు అగ్ర తాంబూలం..

గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి నాయకులను కొందరు దేవాలయ కమిటీ నాయకులు వారి నిర్వహించే దేవాలయాలకు సైతం అనుమతించని పరిస్థితి నెలకొంది. వైసీపీతో అంట కాగిన ఆ నాయకులు టిడిపికి చెందిన ఓ ప్రధాన నాయకుడు దర్శనం కోసం దేవాలయం లోకి వెళ్లాలని ప్రయత్నిస్తే ఓ దేవాలయ కమిటీ వారి రాకను అడ్డగించింది. దేవాలయం అంటే ప్రతి ఒక్కరికి దర్శనం చేసుకునే భాగ్యం కల్పించాలి. ఆ జ్ఞానం తెలియని మూరు?లు కమిటీ నాయకులు కావడం వల్ల తీవ్ర అవమానపరిచినట్లు అప్పట్లో పట్టణ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. అదే కమిటీ నాయకులు పార్టీ ఓడిపోగానే ఎన్ డి ఏ కూటమిలోని జాతీయ పార్టీ వైపు వెళ్లి అక్కడ కూడా చక్రం తిప్పుతుండడం టిడిపినే కాదు కొందరు వైసీపీ శ్రేణుల్లో ముక్కును వేలేసుకుని పరిస్థితి ఇక్కడ ఏర్పడుతోంది. ఓ ప్రజా ప్రతినిధిగా అటువంటి వ్యక్తులను మందలించాల్సింది పోయి హక్కున చేర్చుకోవడం విమర్శలకు గురిచేస్తోంది.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

**పామిడి, మేజర్ న్యూస్ :**

స్థానిక పెన్నానదితో పాటు గ్రామీణ ప్రాంతాలలోని వంకలు, వాగులు, చెరువులు, కుంటల నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీధరమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో గుర్తించబడిన ఇసుక రీచులు లేవన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్కు రూ. 5వేలు, టిప్పర్కు రూ. 25వేలు, ఎద్దులబండికి రూ. 2వేలు జరిమానా విధిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసుశాఖ సమన్వయంతో ఓ బృందంను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఆ ముగ్గురు కదలరు..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారు. కోర్టుల కేసులు అంటూ బదిలీలకు మోకాలు అడ్డుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ.. ఏ ప్రభుత్వ శాఖలో లేని వింత పోకడ విద్యాశాఖలో కనిపిస్తోంది. దీనిపై జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్రస్థాయి అధికారులు కూడా స్పందించాల్సి ఉంది. లేకపోతే బదిలీలు లేక పాతుకుపోయిన అధికారుల ఇష్ట రాజ్యానికి ప్రభుత్వమే బాటలు వేసినట్టు అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఎంఈఓ ల బదిలీల దిశగా అడుగులు పడతాయని ఆశిద్దాం.

## ఎర్రగుడి గ్రామంలో గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన ఎంపీడీవో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామ సచివాలయంను ఎంపీడీవో రామచంద్ర శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందించాలని తెలియజేశారు. అలాగే స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం ఏ రోజుకు ఆ రోజు అన్ని కార్యక్రమం నిర్వహించవలసిందిగా సచివాలయ సిబ్బందికి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపుర నగరంలోని రాణి నగర్, అంగన్వాడి 11 సెక్టర్ నందు, పౌష్టికాహార మాసోత్సవాలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ విష్ణువర్ధని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇంటి పరిసరాలలో లభించే ఆకు కూరలు, కాయగూరలతో కూడిన పౌష్టికాహారమే తల్లి బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని సూపర్వైజర్ విష్ణువర్ధని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పాలు గుడ్లు వాటిని రోజు తీసుకోవాలన్నారు. అప్పుడు పోషణ లోపం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంగన్వాడీ టీచర్స్ శేషమ్మ, సత్యవతి, అరుణ, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆసుపత్రి ఎదుట నిరసన చేపట్టిన

## కాంట్రాక్టు ఉద్యోగులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కాంట్రాక్ట్ ఉద్యోగులు శుక్రవారం నిరసన చేపట్టారు. నిరసనలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చాలీ చాలని జీతం తో ఉద్యోగాలు చేస్తున్నమన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు లేకున్నా ప్రాణాలు పణంగా పెట్టి కరోనా వంటివి విపత్కర పరిస్థితులలో విధులు నిర్వహించామని అన్నారు. ఒక పేషెంట్ కు అనుక్షణం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ ప్రభుత్వమైన మమ్మల్ని గుర్తించి న్యాయం చేయాలని, కాంట్రాక్ట్ విధానం చేస్తున్న అందరిని పర్మనెంట్ చేయాలని మీడియా ముఖంగా కోరారు.

## పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని పలు కాలనీలలో గల అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గుట్ట వీధి అంగన్వాడీ కేంద్రం నందు గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరై పౌష్టికాహారం గురించి తెలుసుకన్నారు. ఆకుకూరలు బాగా తినాలని, పండ్లలో జామకాయ, బొప్పాయి, అరటి బాగా తినాలని, మునగాకులో ఐరన్ బాగా వుంటుందని, అన్నం ఎసురు పెట్టి చేయాలని, అన్నం వంచకుండా చేయాలని తెలియజేశారు గుడ్డును ఉడికించి తినాలని తెలియజేశారు. అలాగే బిటి పకీరప్ప కాలనీ నందు పౌష్టికాహార మాస ఉత్సవాలను సూపర్వైజర్ బి శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా హ్యాండ్ వాష్ ఏడు రకాల పద్ధతులతో చేసి గర్భవతులు, బాలింతలకు అవగాహన కొరకు చూపించడానికి స్టాల్ పెట్టడం జరిగింది. ఆకుకూరలో కాయగూరలు మునగాకు ప్రతిరోజు తినాలని మరియు అంగన్వాడి సెంటర్లో గర్భవతి బాలింతలకు ఇచ్చు సరుకుల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్ మేరీ, ఆయా సత్యవతి, ఏఎన్ఎం నయోమి, ఎంఎస్కే ప్రభావతి, కె సంధ్య, శర్మిల, ఉమ, ఉమాదేవి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



## పిఎంకెవివై ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్ :** పిఎంకెవివై ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సాయి నగర్ లోని ఎన్ఎసి సెంటర్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పీఎంకేవీవై పథకం ద్వారా శిక్షణ పొందుతున్న టువంటి విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడడం జరిగింది. మీకు ఉద్యోగం ఎక్కడ కావాలి, ఎంత జీతం కావాలి, ఉద్యోగం లోకల్ లో చేయగలరా, లోకల్‌గా ఉద్యోగం దొరకని పక్షంలో బయట బెంగుళూరు, హైదరాబాదు, చెన్నై వంటి నగరాలలో పనిచేయగలరా అని జిల్లా కలెక్టర్ అడిగారు. దీనికి సమాధానంగా వారు ఉద్యోగ అవకాశం కల్పిస్తే ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలక్ట్రిషన్, ల్యాండ్ సర్వే శిక్షణ నందు మంచి నైపుణ్యం తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ పూర్తయిన తర్వాత వీరికి ప్లేస్మెంట్ ఇప్పించాల్సిందిగా స్కిల్ డెవలప్మెంట్ అధికారులని, ఎన్ ఎ సి ఏడిలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎన్ ఎ సి శిక్షణ తరగతులను, ల్యాబ్ ను, హాస్టల్ రూములను పరిశీలించారు. పక్కనే ఉన్న ఆర్ అండ్ బి కి సంబంధించిన భవనాన్ని ఎన్ ఎ సికి ఇవ్వడానికి ఈ ఆఫీస్ ఫైల్ ను తయారుచేసి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎసి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కూలిన హెచ్ఎల్‌సి వంతెన

### వంతెనలపై ఆర్టీసీ బస్సులకు మాత్రమే నిషేధమా?

### స్కూల్ బస్సులు, ప్రైవేటు లారీలు తిరగవచ్చా?

### ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత?



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాల్యం నుండి నాగేపల్లి మీదుగా హెూన్నూరు పోయే దారిలో మాల్యం నాగేపల్లి వద్ద హెచ్ ఎల్ సి కాలువపై ఉన్న ప్రధాన దారి వంతెన శుక్రవారం కూలిపోయింది. ఈ వంతెన పైనే ఐదు నిమిషాల ముందు ఒక బోర్వెల్ వెళ్లడంతో ఇది కూలినట్లు స్థానికులు తెలిపారు. ఎవరికి ఎలాంటి ప్రమాదము జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. హెచ్ ఎల్ సి వంతెనపై ప్రయాణాలు ప్రమాదకరమని ఈ వంతెనలు శిథిలావస్తులో ఉన్నాయని అధికారులు ఒక్క ఆర్టీసీ బస్సులకు మాత్రమే నిషేధించారు. మిగిలిన పెద్దపెద్ద ట్రక్కులు, లారీలు, స్కూల్ బస్సులు యధావిధిగా ఈ వంతెనలపైనే ప్రయాణం చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోయారు. మాల్యం నాగేపల్లి మధ్యలో రోడ్డు మార్గంలో వంతెన కూలిపోవడంతో నాగేపల్లి గరుడచేడు మీండ్లపల్లి తుమ్మిగనూరు హెూన్నూరుకు పోయే గ్రామాల ప్రజలు గమనించాలని తహసిల్దార్ ఫణి కుమార్ తెలిపారు. ఈ దారిని హెచ్ ఎల్ సి కాలువపై వంతెన నిర్మించేంతవరకు ఈ రాకపోకలు నిలిపేశామన్నారు. పై గ్రామాలకు వెళ్లాలంటే మాల్యము నుండి హెచ్ ఎల్ సి కాలువ ఎడమవైపు నుండి కాలువ పక్కలోనే దారిని మళ్లించినట్లు తహశీల్దార్ ఫణికుమార్ తెలిపారు.

## ఉపాధ్యాయులను తప్పు పట్టడమే

# లక్ష్యంగా పని చేస్తున్న ఎంఈఓ 2

### ఈ ఎంఈఓ2 మాకొద్దు అంటూ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల ఉపాధ్యాయులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు ఎంఈఓ 2 హరికృష్ణ, పాఠశాలకు తనిఖీ వచ్చినపుడు వారి యొక్క ప్రవర్తన ఉపాధ్యాయులకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆయన మాకొద్దంటూ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయులు అందరూ కలిసి తహసిల్దార్ షర్మిలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంఈఓ 2 హరికృష్ణ పాఠశాలను సందర్శనకు వచ్చినప్పుడు ఉపాధ్యాయలను నిలబెట్టి మాట్లాడటం, వారు కూర్చుని వారు సందర్శన సమయం అంతా ఇలా చేయడం, ఉపాధ్యాయులను వారు ఉన్నంత వరకు చేతులు కట్టుకొని ఉండమని చెప్పడం, కోడిగుడ్ల పరిమాణం తక్కువగా ఉన్నాయి, అవి నీ తల అంత ఉండాలని వెటకారంగా మాట్లాడడం, పాఠశాల సందర్శనకు వస్తే ఉపాధ్యాయులు అందరూ భయభ్రాంతులకు గురవుతున్నారనీ, ఎంఈఓ వలన ఉపాధ్యాయులు అందరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదనీ, ఉపాధ్యాయులు ఒక అభద్రత భావంతో నిందారోపణలకు గురి కావడం జరుగుతున్నది. ఒక సహృద్భావ వాతావరణం లేదని మండల ఉపాధ్యాయులు అందరూ బాధపడుతున్నారని, పాఠశాల సమయం ముగిసిన తర్వాత కూడా పాఠశాలలో ఉండడం, పై అధికారిగా పాఠశాలను తనిఖీ చేయడం తప్పు కాదు కానీ, ఉపాధ్యాయులను తప్పు పట్టడమే లక్ష్యంగా ఆయన వ్యవహారం ఉన్నదని, పని బుక్స్ ను చూస్తూ, రాయునప్పుడు ఏంటి ప్రభుత్వం మారిందని, వర్క్ బుక్ చూడమని అనుకున్నారా అని చెప్పడం, ఉపాధ్యాయులు ఆత్మ గౌరవం దెబ్బతీసేలా ఆయన మాటతీరు ఉన్నదని, ఉపాధ్యాయులు చాలామంది మదన పడుతున్నారు. ఎంఈఓ 2 తో రెండు రోజుల నుండి జరిగిన సంఘటనలు పరిశీలిస్తే మండలంలోని ఉపాధ్యాయులు సంఘాలు అన్నిటినీ తప్పు పట్టడం, ఎంఈఓ 2 వారు పత్రిక ప్రకటనలు కూడా ఇవ్వడం జరిగింది. పై విషయాలపై మండలము లోని ఉపాధ్యాయులు అందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతేగాక ఎంఆర్సి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో కూడా వారు సమన్వయం లోపంతో ఉన్నారు, సిబ్బంది కూడా చాలా అభద్రత భావంతో పనిచేయుచున్నారని , ఎంఈఓ1 తో కూడా ఎంఈఓ 2 సఖ్యంగా వ్యవహరించడం లేదని, ఎంఈఓ2 గా వీరు ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారని, కావున పై సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ఎంఈఓ 2 హరికృష్ణ ను తప్పించాలని, ఈ విషయలను ఉన్నతాధికారులు తెలియజేయడం జరిగిందని మండల ఉపాధ్యాయులు, మండల ఎఫ్ఏఎఫ్టిఓ వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హిందూపురంలో అంగరంగ వైభవంగా

## వినాయక నిమజ్జనం

### - దాతల సాయంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు











**హిందూపురం మేజర్ న్యూస్ :-** వినాయక నిమజ్జన శోభాయాత్ర హిందూపురం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రశాంతంగా ప్రారంభమైన వినాయక నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం వీక్షించడానికి విచ్చేసిన వేలాది మంది భక్తాదులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రతి ఏడాది వినాయక నిమజ్జనం కార్యక్రమంలో వినాయక సేవాసమితి మండపాల నిర్వాహకులతో పాటు దాతల సహకారంతో తాగునీరు, మజ్జిగ పానకం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు,అదేవిధంగా ఈ ఏడాది కూడా వినాయక నిమజ్జన శోభాయాత్రకు విచ్చేసిన వేలాదిమంది ప్రజలకు తాగునీరు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయక సేవా సమితి మండపాల నిర్వహణతో పాటు,సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో బి నవీన్ ని చల్ ఆధ్వర్యంలో సింధూరి హెూటల్ ముందు బాగాన భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఇదేవిధంగా బిఎస్ విద్యాసాగర్ కుటుంబ సభ్యులు, సమాజ సేవకులు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్,గోకుల్ బార్ యాజమాన్యం,గంగమ్మ దేవి ఆలయం ట్రస్ట్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులందరూ తీర్థ ప్రసాదాలు అందుకున్నారు ట్రస్ట్ సభ్యులు తదితర దాతల ద్వారా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని హజరత్ సిద్ధిఖ్ భాషా దర్గా నందు ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మదినాన్ని పురస్కరించుకొని మీలాద్ ఉన్ నబీ పండుగ శుభ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో సెప్టెంబర్ 15 న ఆదివారం, ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు పాల్గొని, రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా శుక్రవారం ఒక ప్రకటనలో ఫ్రెండ్స్ సహారా కమిటీ సభ్యులు తెలిపారు.




రక్తదానం చేయాలనుకునేవారు మీ యొక్క వివరాలు ఈ కింది నెంబర్లకు సంప్రదించగలరు. 9908052610, 9885064595, 9030496400, 7032551237, 9652292173, 9010421208.

## డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**- ఒక ఫోన్ కాల్‌తో స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలో డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది నా వరకు ఫిర్యాదులు చేస్తున్నారంటే శానిటేషన్ సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో 21వ డివిజన్ అంబేద్కర్ నగర్ లో కాలువలు నిండి, మురుగునీరు బయటకి రావడం పై స్థానికులు ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన వెంటనే స్పందించారు. నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందికి ఫోన్ ద్వారా మాట్లాడి ఎందుకు పరిస్థితి ఇలా ఉందని ఆరా తీశారు. వెంటనే సిబ్బందిని పంపి శుభ్రం చేయించాలని ఆదేశించారు. వెంటనే శానిటేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని కాలువలను శుభ్రం చేశారు. సీజనల్ వ్యాధులు ఉన్న నేపథ్యంలో పరిసరాలన్నీ శుభ్రంగా ఉండాలని ఆయన సూచించారు. ఇలా డ్రైనేజీలు రోడ్లపై పొంగిపొర్లడం వలన జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. నగరపాలక సంస్థ సిబ్బంది నిత్యం దీనిపై పర్యవేక్షణ ఉండాలని దగ్గుపాటి ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఫిర్యాదులు రాకూడదని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : 22 రోజుల నుండి సమ్మెబాట పట్టిన శ్రీ సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు సమ్మె విరమించారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. కొత్తచెరువు సమీపంలోని సత్యసాయి పంప్ హౌస్ వద్ద కార్మికులు చేపట్టిన దీక్షను విరమించినట్లు ఐ ఎఫ్ టి యు కార్యదర్శి రాము తెలిపారు. కార్మికులకు రావలసిన ఏడు నెలల వేతన బకాయిలు, ప్రభుత్వం విడుదల చేసినట్లు సమాచారం అందడంతో సమ్మె విరమించుకొని, విధులకు హాజరు కానున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ డిమాండ్లను అంగీకరించి, నిధులు విడుదల చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక క్యూ సి, క్యూ ఏ, రిపోర్టు కూడా రద్దు చేయాలని కార్మికులు కోరారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: బాలింతలు, గర్భవతులు, చిన్నారులు ఐసిడిఎస్ అందిస్తున్న పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుందని ఓబుల దేవర తెలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని బుచ్చిరాజు పల్లి గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార మాసో త్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ రక్తహీనత, అనారోగ్యం, బారిన పడకుండా ఉండాలంటే ఆకుకూరలు, తాజా కూరగాయలు, గుడ్లు, పాలు, పప్పు దినుసులు తీసుకోవాలని ఆమె సూచించారు. దీంతోపాటు ఐసిడిఎస్ అందించే ఆహారాన్ని తప్పని సరిగా తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్య కర్తలు, ఆయాలు, బాలికల, గర్భవతులు తదితరులు ఉన్నారు.

## కట్టించుకున్న డబ్బు వెనక్కు ఇప్పించండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పలువురు సెక్యూరిటీగార్డులు గత నాలుగు నెలలు పెండింగ్ వేతనాలు వెంటనే ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ నుంచి వెంటనే మంజూరు చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులుకు ఇటీవలె వినతిపత్రం అందచేశారు. పెండింగ్ వేతనాలు మంజూరు చేయించడంతో పాటు తాము పాఠశాలల్లో పనిలో చేరిన సమయంలో ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ జిల్లా మేనేజరు తమ నుండి డబ్బులు కట్టించుకున్నారని, ఆ డబ్బును వెనక్కు ఇప్పించాలని వారు గిరిజన సంక్షేమ అధికారిని కోరారు. పెండింగ్ జీతాల మంజూరు విషయంపై ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ రాష్ట్ర ఎండితో మాట్లాడానని రెండు,మూడు రోజుల్లో జీతాలు జమ చేస్తామని చెప్పినట్లు గిరిజన సంక్షేమ అధికారి వారితో తెలిపారు. అయితే పని చేరిన సమయంలో డబ్బులు కట్టించుకోవడంపై తమకు సంబంధం లేదని, డబ్బు ఎవరు కట్టించుకున్నారో వారితోనే అడగాలని అధికారి సెక్యూరిటీగార్డులకు తెలియజేశారు. అయితే ఏస్ఆర్ఆర్, ఏజెన్సీ జిల్లా ప్రతినిధులు వర్కర్లను గురుకుల పాఠశాలల్లో విధుల్లోకి తీసుకునే సమయంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఏజెన్సీ జిల్లా ప్రతినిధులను అడిగితే సంఘాల నాయకులే వారి అనుకూలమైన వారిని పనుల్లోకి పంపిస్తున్నారని తెలియజేస్తున్నారు. ఇది ఇలా ఉంటే డబ్బులు ఇచ్చి పనుల్లో చేరిన వర్కర్లు, మానేసిన వర్కర్లు తమతో కట్టించుకున్న డబ్బు వెనక్కు ఇవ్వాలని ఏజెన్సీ జిల్లా ప్రతినిధికి ఫోన్లు చేస్తున్నారు. మరికొందరైతే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాతో కట్టించుకున్న డబ్బు వెనక్కు ఇవ్వాలని ఫిర్యాదులు చేశారు. ఇలాంటివి జిల్లాలో మరిన్ని ఉన్నట్లు సమాచారం.

# వ్యవసాయ అధికారులంతా గ్రామాల బాట పట్టాలి

**- ప్రతి ఒక్క రైతుకి పార్టీలకు అతీతంగా ఈ క్రాప్ నమోదు కావాలి - ఇన్పుట్ సబ్సిడీ క్రాప్ ఇన్సూరెన్స్ ప్రతి రైతుకు అందాలి**

**- వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - రెండు జిల్లాల జేడీలతో పరిటాల సునీత సమావేశం**



**రామగిరి మేజర్ న్యూస్:** వచ్చే మూడు రోజులు పాటు ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులంతా గ్రామాల్లో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, ఇతర ముఖ్య అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. జిల్లాలో పంటల పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఈ ఖరీఫ్ లో వర్షాలు సరిగా కురువక వేరుశనగ, కంది, ఆముదం వంటి పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి రైతుకు పంట నమోదు అన్నది చాలా ముఖ్యమని ఆమె అన్నారు. పార్టీలకతీతంగా రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఈక్రాప్ నమోదు కావాలని ఆమె స్పష్టంగా ఆదేశించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలైన ఉలవలు, పెసలు, అలసందలు, జొన్నలు ప్రభుత్వం అందిస్తోందని ఇలాంటి సమయంలో.. వీటిని రైతును తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందించే కార్యక్రమాల గురించి గ్రామాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రేపటి నుంచి 3రోజులు సెలవులు ఉన్నా కూడా.. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో రైతుల పొలాలను సందర్శించాలన్నారు. రైతులు కూడా వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించి తప్పకుండ ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలని పరిటాల సునీత అన్నారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, ఉప సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయశాఖ అధికారులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు వడ్డే సిమెంట్ పోలన్న ఆర్థిక సాయం..

**- ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2,00,016 - సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేసిన సిమెంట్ పోలన్న, జెరిపిటి కృష్ణమూర్తి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : విజయవాడలో వరదలతో అల్లాడుతున్న బాధితులకు తనవంతు సాయంగా అనంతపురం ఉమ్మడి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న 2 లక్షల 16 రూపాయలను అందించారు. సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తితో కలిసి ఆయన శుక్రవారం విజయవాడలో స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు చెక్ అందజేశారు. వరద బాధితుల కోసం 2 లక్షల 16 రూపాయలను అందజేసిన టీడీపీ నాయకులు, వడ్డెర సంఘం నేత సిమెంట్ పోలన్నను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. కష్టాల్లో ఉన్న విజయవాడ వాసులకు అండగా తనవంతు సాయంగా వడ్డే సిమెంట్ పోలన్న నగదు అందించడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం జెరిపిటి కృష్ణమూర్తి, వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. శ్రీసత్యసాయి (పుట్టపర్తి) జిల్లా ప్రజల తరపున ఈ సహాయం అందజేశామన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ నేపథ్యంలోనే విజయవాడ వరద బాధితుల కోసం తమవంతు సహకారం అందించామన్నారు. వరద బాధితుల కోసం మరింత మంది మానవతావాదులు ముందుకొచ్చి వరద బాధితుల కోసం సాయం అందించాలని వారు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు వడ్డే పుల్లన్న తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపుర నగరంలోని రాణి నగర్, అంగన్వాడి 11 సెక్టర్ నందు, పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ విష్ణువర్ధని హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇంటి పరిసరాలలో లభించే ఆకు కూరలు, కాయగూరలతో కూడిన పౌష్టికాహారమే తల్లి బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని సూపర్వైజర్ విష్ణువర్ధని తెలిపారు. ఈ కార్యక్రమంలో ౨ అంగన్వాడీ టీచర్స్ శేషమ్మ, సత్యవతి, అరుణ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ హుండీ సొమ్మును కాజేయాలని ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఎస్పీకి ఆలయ పూజారి చెన్నకేశవులు ఫిర్యాదు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలోని పుణ్యక్షేత్రమైన మారూరు చిన్న కదరయ్య ఆలయంలో స్వామి వారికి భక్తాదులు కానుకల రూపంలో హుండీలో వేసిన సొమ్మును కాజేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ పూజారి చెన్నకేశవులు శుక్రవారం జిల్లా ఎస్పీ జగదీష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి చెన్నకేశవులు మాట్లాడుతూ మరూరు గ్రామంలో వెలసిన మహా పుణ్యక్షేత్రమైనశ్రీ మరూరు చిన్న కదరయ్య స్వామి గుడికి ఆంధ్ర, కర్ణాటక ,తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామి వారి దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని, కానుకలను హుండీలో వేస్తుంటారన్నారు. అలా వేసిన కానుకలని మరూరు గ్రామానికి చెందిన గంజి నరేష్ ,నాగరాజు ,వంశీకృష్ణతో పాటు మరికొంతమంది ఆలయంలో ఎవరూ సమయంలో స్వామి వారి హుండీని పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను కాజేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ స్పందించి ఆలయ హుండిని పోలీసుల సమక్షంలో లెక్కించి, భక్తాదులు కానుకల రూపంలో ఇచ్చిన సొమ్మును ఆలయ అభివృద్ధికే ఖర్చు పెట్టేలా చూడాలని చెన్నకేశవులు కోరారు

## నేడే వైకుంఠ వాసుని సేవలో ఒకరోజు కార్యక్రమం - అనంతలో శ్రీవారి సేవలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గత నాలుగు సంవత్సరాలుగా సాయి ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పూజ కార్యక్రమం లో భాగంగా సెప్టెంబర్ 14వ తేది (రెండవ శనివారం) ఏకాదశి నాడు ఉదయం 5గం.లకు సుప్రభాత సేవతో ఈ కార్యక్రమం మొదలవుతుందని, అనంతరం సూర్యప్రభ వాహనసేవ, స్నపన తిరుమంజనం, సహస్ర కలశాభిషేకం, హనుమద్ వాహన సేవ, అష్టదళ పద్మపాదసేవ, తోమాల సేవ, పుష్పయాగం,తిరుప్పావడ సేవ,7 శనివారాల వ్రతం, గరుడువాహన సేవ,సహస్ర దీపాలంకరణ సేవ, ఎదుర్కొల్లు ఉత్సవం, కల్యాణోత్సవం, చంద్ర ప్రభ వాహన సేవ, పవళింపు సేవ తో కార్యక్రమం ముగుస్తుందని ఆయన తెలిపారు. లిఈ కార్యక్రమం లో సేవ కర్తలుగా పాల్గొనే అవకాశం ఉంటుందని ఆసక్తి కలిగిన వారు డా.విజయ సాయి కుమార్ ప్రెసిడెంట్ సాయి ట్రస్ట్ -8712345520 ను సంప్రదించగలరని ఆయన తెలిపారు. ఈ సేవ కార్యక్రమలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కావాలని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు.

# ఎస్‌జిఎఫ్ మండల స్థాయి పోటీల నిర్వహణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఎస్‌జిఎఫ్ మండల స్థాయి పోటీల నందు బాలురు విభాగంలో అండర్ 17 వాలీబాల్ నందు జడ్.పి.హెచ్.ఎస్ గోరంట్ల బాయ్స్ స్కూల్ విన్నర్స్ గాను, పాలసముద్రం స్కూల్ రన్నర్స్ గాను నిలవడం జరిగినది. షటిల్ బ్యాడ్మింటన్ నందు అండర్ 17 విభాగంలో జడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ ప్రథమ స్థానం పాలసముద్రం ద్వితీయ స్థానంలో నిలవడం జరిగినది. అండర్ 17 చెస్ విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ప్రథమ ద్వితీయ స్థానంలో నిలవడం జరిగినది. ఎస్‌జిఎఫ్‌లో భాగంగా అండర్ 14 చెస్ విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ పులేరు ద్వితీయ స్థానం సాధించి కాన్స్టిట్యూషన్ లెవెల్ కు సెలెక్ట్ కావడం జరిగినది. అండర్ 14 షటిల్ బ్యాట్మెంటన్ విభాగంలో జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ పులేరు ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ బూదిలి ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. అథ్లెటిక్స్ విభాగం నందు అండర్ 17/100 మీటర్స్ విభాగంలో చరణ్ ప్రథమ స్థానం కుల్దీప్ ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. 200 మీటర్స్ పరుగు నందు అభిషేక్ రెడ్డి ప్రథమ స్థానం తనోజ్ కుమార్ ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. అండర్ 14 విభాగం నందు 100 మీటర్ల పరుగులో ఫోటోలు తేజ ప్రథమ స్థానం, రాజశేఖర్ రెడ్డి ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. 200 మీటర్ల విభాగంలో తరుణ్ ప్రథమ స్థానం, ప్రశాంత్ ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. అండర్ 17 ఖోఖో విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ వానవోలు ప్రథమ స్థానం జడ్పిహెచ్‌ఎస్ బూదలి ద్వితీయ స్థానం స్థానం సాధించడం జరిగినది. అండర్ 14 ఖో ఖో జడ్.పి.హెచ్.ఎస్ వానుగోలు ప్రథమ స్థానం జడ్పిహెచ్‌ఎస్ బూదిలి ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడిలు రామ్మోహన్, వెంకటరమణ నాయక్, రామచంద్రనాయక్, కృష్ణారెడ్డి, మనోహర్, భాష, రవీందర్ నాయక్, రజిని కుమార్ పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ మరియు వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులు ఎవరయితే కళాశాల విద్యను ఇష్టపూర్వకంగా కష్టపడి చదువుతారో అటువంటివారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రులు మీపై ఉంచుకున్న కలలను నెరవేర్చేలా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి 5 లేదా 6 సంవత్సరాలు పూర్తిగా చదువు పైన దృష్టి కేంద్రీకరించి మీ లక్ష్యాలను చేరుకునే దిశలో అడుగులు వేయాలని అప్పుడే మీరు కోరుకున్న ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలియజేశారు. కళాశాలలో జరిగిన ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్ భాషా, నంద గోపాల్, అరవింద్, కవిత, హరీష్ బాబు, రఘునాథ రెడ్డి, బాల మోహన్, లక్ష్మీదేవి, శ్వేత, ఆర్షియ, నౌరీన్, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి..

**-హెడ్మాస్టర్ మేరీ వర కుమారి.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** కరాటే అనే క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సబ్ జూనియర్ కేటగిరి లో గవ్వల యువ సంధ్య-28 కేజీ విభాగంలో వెండి పతకముతో పాటు మూడు వేల రూపాయలను హెడ్మాస్టర్ అందజేశారు. అనంతరం మేరీ వర కుమారి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడారంగంలో మరింత రాణిస్తూ అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు, కరాటే మాస్టర్ ఇనాయత్ భాష కు మంచి పేరు, గుర్తింపు తీసుకొని రావాలని వారు తెలిపారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ చట్టాన్ని నాశనం చేసినది మీరు

**- మాజీమంత్రి ఉష శ్రీ పై జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ మండి పాటు**



**తాడిమర్రి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న నిధులు విధులు దుర్నియోగం చేసి నేడు నీతులు వర్ణించడం ఎంతవరకు సబబు అని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ మండిపడ్డాడు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం 14,15 ఫైనాన్స్ నిధులన్నీ కూడా పిడిఎఫ్ ఖాతాలకు మళ్ళించి క్షేత్రస్థాయిలో అభివృద్ధి చెరకుండా అడ్డుకున్నది వైకాపా ప్రభుత్వం అన్నారు. పలుసార్లు అప్పటి ప్రజాప్రతినిధులను కలిసి మాకు నిధులు ఇవ్వాలని కోరిన స్పందించడం లేదన్నారు. బటన్ నొక్కుతున్నామనే పేరుతో కోట్లాది రూపాయలను తన పత్రిక తన చానల్కు యాడ్స్ ఇచ్చుకుంటూ రాష్ట్రాన్ని దోచుకున్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో వీధులైట్లతోపాటు చిన్నపాటి సిసి రోడ్లు కూడా మరమ్మత్తు చేయలేకపోయామని వాపోయాడు. ఇప్పుడు వచ్చి నీతులు వర్ణించడం సాక్షాత్తు రాష్ట్ర మంత్రిపైనే తన వెంట సర్పంచులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు ఆ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారన్నారు.వరద బాధితులకు సహాయార్థం రాష్ట్రంలో వరదలు వచ్చి ప్రజలు విలవిలా లాడుతూ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు మంత్రి సవిత కూడా అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శిస్తూ బిజీగా ఉన్నారన్నారు. అలాంటి ఆమెపై నిందలు మోపడం మాజీ మంత్రి ఉషశ్రీ కి తగదన్నారు. 20 రోజుల నుంచి విజయవాడ శ్రీకాకుళం తదితర పలుచోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీస వైకాపాకు చెందిన వారు పరామర్శించిన దాఖలు లేవన్నారు.కనీసం భరత బాధితులకు వైపు కన్నెత్తి చూడని వారు ఇప్పుడు ప్రకటనలు చేయడం ఏమిటన్నారు.రెండున్నర సంవత్సరం పాటు నువ్వు మంత్రిగా ఉండి జిల్లా పై కన్నెత్తి చూడకుండా ఉండి ఇప్పుడు వచ్చి ప్రకటనలు చేస్తావా. ఎవరి మెప్పుకోసం ఈ కలెక్టర్కు ఫిర్యాదు చేశావో తెలపాలని డిమాండ్ చేశారు.

## రైతు, కార్మిక ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన వ్యక్తి ఏచూరి




**ధర్మవరం మేజర్ న్యూస్:** రైతు, కార్మిక, ప్రజా పక్షాన నిలబడి అలుపెరగని పోరాటాలు చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని సీపీఎం జిల్లాకమిటీ నాయకులు జం గాలపల్లి పెద్దన్న, ఎస్‌బాషాలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచి పాదయాత్రలోకి అడుగుపెట్టి ఐదు దశాబ్దాల పాటు ప్రజా సమస్యలపై పోరాడారు. రాజ్యసభ సభ్యునిగా ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి కృషిచేశాయి. మూడు పర్యాయాలు సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా పార్టీకి ఎనలేని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్ ఎల్ ఆదినారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి శేషంపల్లి మారుతి, చేనేత కార్మిక సంఘం వెంకటస్వామి, హరి, అంగన్వాడి నాయకులు, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు, టాటా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతోనే విద్యార్థినులకు భోజనం పంపిణీ..

**- కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** దాతల సహకారంతోనే విద్యార్థినీలకు భోజనమును పంపిణీ చేస్తున్నామని కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో ఈ కార్యక్రమం నడుస్తోంది అని, ఇందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో భోజనమును పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం 450 మంది విద్యార్థినీలకు కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి చేతులు మీదుగా భోజనాన్ని వడ్డించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలోనే సంతృప్తి

**-టిడిపి నాయకులు రాయపాటి శివ.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని పట్టణ 36వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రాయపాటి శివ, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేట రైల్వేస్టేషన్ రోడ్డు లో గల సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపాటి శివ, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కీర్తిశేషులు మా నాన్న రాయపాటి గంగాధర్ నాయుడు జ్ఞాపకార్థం ఈ శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, 2 డి ఏకో ఉచితంగా నిర్వహించామని తెలిపారు. అంతేకాకుండా గుండె నొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెల్లో మంట కలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చమటలు పట్టడం లాంటి సమస్యలు కూడా డాక్టర్ హరీష్ చే వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 168 మంది రోగులు కు వైద్య చికిత్సలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపాటి శైలజ, కార్యనిర్వాహ కులు సురేష్ చౌదరి, మంత్రి ముఖ్య అనుచరుడు హరీష్ కుమార్, పురుషోత్తం గౌడ్, నాగ శేషు నాయుడు, సిబిఎన్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం వితరణ



నల్లమాడ,మేజర్ న్యూస్: ఇటీవల విజయవాడలో సంబంధించిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు అండగా ఉంటామని, అందుకు తగ్గట్టుగానే మేము సైతంఅంటూ మండలంలోని మసకవం కపల్లి, మూలప్ప గారి పల్లి కుటాలపల్లి గ్రామాలలో తెదేపా నాయకులు ఇంటింటా తిరిగి బియ్యం బేడలు దుస్తులు ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగానే అంద జేసినట్లు తెదేపా నాయకులు శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు వీటిని సేకరించి అందజేసి వరద బాధితులు కు అందజేయడానికి పంపునున్నట్లు నాయకులు తెలిపారు. అదే విధంగా పెమనకుం టపల్లి, కుటాలపల్లి తదితర గ్రామాల నుండి కూడా బియ్యం సేకరించినట్లు నాయ కులు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మంజు నాథరెడ్డి, క్షేత్ర సహా యకులు కుటాలపల్లి మంజునాథరెడ్డి,నల్ల మాడ, మసకవం కపల్లి, మూలప్ప గారి పల్లి గ్రామాల నాయకులు బయా రెడ్డి , సిపి రామచంద్ర, వలం కిష్టయ్య, మాజీ సర్పంచ్ బి నాగ భూషణం, సి ఎల్లప్ప, సి వెంకటరమణ, సి రవి, ఎం కృష్ణమూర్తి, ఎం నారాయణస్వా మి, ఏ రాము, ఏం మహేష్, చంద్రశేఖర్, మాజీ డైరెక్టర్ నరసింహులు మైలే అశోక్ కుమార్ ,ఎం నరసింహులు, ఎం మల్లికార్జున, నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు సీతారాం ఏచూరి

### - నివాళులర్పించిన సిపిఎం నాయకులు



కదిరి, మేజర్ న్యూస్: సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రతి శోచనీయమని, ఆదర్శ కామ్రేడ్ సీతారాం ఏచూరి అంటూ పలువురు నాయ కులు కొనియాడారు. శుక్రవారం పట్టణం లోని సిపిఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటం ఏర్పాటు చేసి మాలలు వేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సుబ్బిరెడ్డి, జీఎల్. నరసింహులు మాట్లా డుతూ ఆరోగ్య సమ స్యలతో ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం ఏచూరి గురువారం తుది శ్వాస విడిచారని, ఆయన మరణం భారతకమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిమ పూనారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జగన్మో హన్, సాంబశివ, బాబ్ జాన్, రామ్మోహన్, ముస్తాక్, తాజుద్దీన్, రాజారెడ్డి, తిరుపాల్, యాకూబ్ ఖాన్, శాంతి భాయి, మాబున్నిసా, మున్ని, జయశ్రీ, మాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు



కదిరి, మేజర్ న్యూస్: నంబులపూలకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఇన్చా ర్జి ప్రధానోపాధ్యా యులు రామాంజులు ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీలు (అండర్ 16,17) నిర్వహించినట్లు తెలిపారు. ఇన్చార్జి హెచ్ఎం మాట్లాడుతూ క్రీడలు మానసికంగా బలోపేతం కావడానికి ఏకాగ్రతను పెంపొందిం చుకోవడానికి పీటలు ఎంతో గాను ఉపయోగపడతాయని తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో రాణిస్తే వాటి వల్ల పొందే సర్టిఫికెట్లు పై చదువులకు ఉద్యోగాలలో రిజర్వే షన్ పొందటానికి సహాయపడతాయని వివరించారు. విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, చెస్, యోగా, టె న్నికాయిట్ పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈ టీలు శివయ్య, మురళి, రమణ నాయక్, రహీం తో పాటు పిడి సందీప్, టి ఎన్ పల్లి పాఠశాల పిఈటి సుహాసిని, కేజీబీవీ పాఠశాల అశ్విని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## నేడు కుటాగుళ్ళ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు

### - విద్యుత్ సరఫరా నిలిపివేత : డిఈఈ

కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని కూటాగుల్ల వద్దనున్న 133/11 విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు చేయాల్సి ఉందని, దీనితో నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నట్లు విద్యుత్ శాఖ డి ఈ మోసెస్ తెలిపారు. మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కదిరి, తలుపుల, గాండ్లపెంట, ముది గుబ్బ, ఓడి చెరువు, ఆమడగూరు మండ లాలు విద్యుత్ వినియోగదారులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని మండ లాల గ్రహించి సహకరించాలని వారు కోరారు.

## తహశీల్దార్ కార్యాలయంకు సీఎం, డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలు అందజేత..



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ నాయకులు చిత్రపటాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్రప టాలను తెలుగుదేశం పార్టీ మండల నాయకులు శుక్రవారం తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వకార్యాలయాలు జాతీయ నాయకుల ఫోటోలతో పాటు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ చిత్రపటాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంద న్నారు. మండలంలోని ప్రతి కార్యాలయం లోనూ ఈ చిత్రపటా లను ఏర్పాటు చేసి ప్రజాసేవకులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అమర్నాథ్ రెడ్డి, వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర, సీనియర్ నాయకులు చామంచి వెంకటరమణ, మిట్రీ కిష్టప్ప, సుంకర ముర ళి, పులకంటి నరసిం హులు, గంగాధర, హనుమంతు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పీడితుల ప్రశ్నించే గొంతుక సీతారాం ఏచూరి

### - ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సమ సమాజ స్థాపన, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేసి.. పీడిత వర్గాల పక్షాన ఎలుగెత్తి ప్రశ్నించే గొంతు వామపక్షవాది సీతారాం ఏచూరి అని సిపిఎం మండల కార్య దర్శి ఆటో పెద్దన్న తెలిపారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్య దర్శి సీతారాం ఏచూరి మృతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రప టాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఆపై నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలను, పెట్టుబడిదారీ విధానాలకి వ్యతిరేకంగా, కార్మిక కర్షక పేదల పీడిత వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విద్యార్థి దశ నుండి ఆయన పోరాటాలు చేశార న్నారు. ప్రజల పక్షాన అలుపెరుగని పోరా టాలు చేసి పలు మార్లు జైలు పాలయ్యారన్నారు. దేశంలో అప్రజా స్వామిక విధానములో అమలు చేసిన ఎమర్జెన్సీకి వ్యతి రేకంగా ప్రజా పోరాటాలు చేశారన్నారు. వామపక్ష సిద్ధాంతాల కు కట్టుబడి, సమ సమాజ స్థాపనకు, నిరుపేదల సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యవాదిగా తన గలం వినిపించి ఉత్తమ పార్లమెంటే రియన్ గా గుర్తింపు పొందారున్నారు. ఆయన చేసిన సేవలను అనుసరించ డమే ఆయనకు మనం ఇచ్చే నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబ్జాన్, నౌషాద్, చాంద్బాషా, మునాఫ్, మధుసూద న్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారం.. సంపూర్ణ ఆరోగ్యదాయకం-సూపర్‌వైజర్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉస్తినిపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిం చారు. పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన నిర్వహించి గ్రామ పుర వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ పౌష్టిక ఆహార పదార్థాలు వాటి విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో లభించే పౌష్టిక ఆహారంతో పాటు పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు లాంటి పౌష్టిక ఆహార పదార్థాలు తీసుకోవడం వలన ఆరోగ్యవం తులుగాఉంటారన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, పౌష్టికాహార పదార్థాలు తీసుకోవాలన్నారు. వాటితో పాటు బాలామృతం లాంటి పదార్థాలు వలన పిల్లల ఎదుగుదలకు జరుగుతుందన్నారు. గర్భవతులు, బాలింతలుకు ఆహారం, పరిశుభ్రత, పిల్లల పెరుగుదల, బాలామృతం గురించి అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతల గృహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ అంగన్వాడి కార్యకర్తలు తస్లీమ్, గౌస్య, శకుంతల, లక్ష్మీదేవి, రజిత, సహాయకులు నాగ మణి, షబానా, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## అన్నదానం చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం - లేపాక్షి ఆలయ చైర్మన్



లేపాక్షి మేజర్ న్యూస్:- అన్నదానం చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం అనేది చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. హిందూపురం పట్టణంలో శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా వారి అమ్మ జ్ఞాపకార్థం కీ,, శే,, రమామణి చారిటబుల్ సౌజన్య తో పట్టణ లోని సి అండ్ ఐ జి చర్చి ముందర అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రమైన లేపాక్షి లోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దాదాపు 75 మంది మహిళలకు శుక్రవారం ఉచితగా పౌష్టికాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే టిడిపి ప్రభుత్వ లక్ష్యం - మంత్రి ఎస్.సవిత

## రొద్దం - కందుకూరుపల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమిపూజ - 3 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

**రొద్దం, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్దే టిడిపి ప్రభుత్వం లక్ష్యమని, అధికారంలోకి వచ్చిన మూడు నెలలోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత వెల్లడించారు. శుక్రవారం రొద్దం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1 కోటి25 లక్షలతో చేపట్టిన రొద్దం-కందుకూర్ల పల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవ ఆంధ్రప్రదేశ్ కింద పారిశుద్ధ్య మెరుగు కోసం మూడు ట్రాక్టర్లను మండలానికి కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారన్నా రని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గ్రామాల స్వరూపాన్ని మార్చాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. అధికారం లోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే అమరావతి రాజధానితో పాటు ఏపీకి జీవనాడి అయినటువంటి పోలవరం పనులకు చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. అదే సమయంలో గ్రామాల్లో నూ అభివృద్ధి పనులు చేట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వంతో



సమన్వయం చేసుకుంటూ నిధులు రాబడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నానన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబు అక్కడి కలెక్టరేట్లోనే 10 రోజుల పాటు ఉండి, వరద బాధితులకు అన్ని విధాలా సహాయమందించేలా చర్యలు తీసుకున్నార న్నారు. తమను వరద ప్రాం తాలకు పంపడమే కాకుండా ఆయనా స్వయంగా నడుం లోతు నీటిలో పర్యటిస్తూ బాధితులకు భరోసా ఇచ్చారు. చంద్రబాబు వల్లే పెద్ద విపత్తు నుంచి బయటపడ్డామని వరద బాధితులు స్వయంగా తమకు చెప్పారని తెలిపారు. చంద్రబాబు, మంత్రులు, అధికా రులు అందరూ పది రోజుల పాటు వరద నీటిలో ఉండి బాధితులకు అండగా నిలబడితే జగన్ మాత్రం బురద రాజకీయాలకు చేస్తున్నారని మండిపడ్డారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రొద్దం మండలంలో రూ.5.44 కోట్లతో 7.72 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మండలంలో మరిన్ని రోడ్లు కూడా నిర్మిస్తామని తెలిపారు. స్వచ్ఛతాహి సేవ ఆంధ్రప్రదేశ్ కింద పారిశుద్ధ్య మెరుగు కోసం మూడు ట్రాక్టర్లను మండలానికి కేటాయించారు. త్వరలో ట్రాలీలు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాల పారిశుధ్యం మెరుగుకు పెద్దపీట వేయాలని అధికారులను ఆదేశించారు. రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమస్యలను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## వరద బాధితులకోసం చేతివృత్తిదారుల సమాఖ్య విరాళాల సేకరణ

### - రూ.50,000 వేలు విలువ చేసే దుస్తులు కెఎస్ గార్మెంట్స్ నిర్వాహకులు



అనంతపురము రూరల్ మేజర్న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయర్థం ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ విరాళాల సేకరణకు తిలక్కో ర్డులో ఉన్న కెఎస్ గార్మెంట్స్ నిర్వాహకులు రాజకుళ్లాయప్ప, డి.హుసేబీ కుమారుడు మహి కుటుంబ సభ్యులు రూ.50,000 వేలు విలువ చేసే 130 మంది మగ పిల్లలకు సరిపోయే దుస్తులను చేతివృత్తిదారుల సమాఖ్య నాయకులకు అందచేసి వరదబాధితుల పట్ల తమ దాతృత్యాన్ని చాటుకుని అండగా నిలవడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహాక అధ్యక్షులు సిలింగమయ్య కెఎస్ గార్మెంట్స్ నిర్వాహకులకు సీపీఐ తరుపున ధన్యాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్లు మేకల పెంపకం పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య,చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు సి నాగప్ప ,ఐలమ్మ కాలనీ కార్యదర్శి నాగరాజు, నగర అధ్యక్షుడు టిసి భూషణ ,జిల్లా సహాయ కార్యదర్శి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనంలో ఉద్రిక్తత

### ధనాపురంలో తెలుగు తమ్ముళ్ల వర్గాల మధ్య ఘర్షణ



పరిగి, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలంలోని ధనాపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి గణేష్ విగ్రహ నిమజ్జనంలో ఊరేగింపు నిర్వహిస్తుండగా తెలుగుదేశం పార్టీలోని పెనుకొండ నియోజకవర్గంలోని ధనాపురంలో రెండు వర్గాలుగా విడిపోయి యువకుల మధ్య వాగ్వాదం జరిగింది. దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామాల్లో పార్టీల శ్రేణులు సంయమనం కోల్పోయి దాడులకు పాల్పడుతున్నారు. గ్రామాల్లో యుద్ధ వాతావరణం నెలకొంది. అసలు కారణమే లేకుండా గొడవలకు దిగుతున్నారు, తన్నుకు చస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో మొదలైన ఘర్షణలు ఎన్నికలు ముగిసాక కూడా రావణ కాష్టంలా ధనాపురం గ్రామాన్ని దహిస్తూనే ఉన్నాయి. అదేవిధంగా శుక్రవారం ఉదయం 7గంటల సమయంలో ఒక్కసారిగా రెచ్చిపోయిన టీడీపీ కార్యకర్తలు ఒకరి మీద ఒకరు కర్రలతో దాడి చేసుకొన్నారు. తీవ్రంగా గాయపడ్డారని పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని సమాచారం. తీవ్రంగా గాయపడిన నరసింహమూర్తి, శివకుమార్ లను మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు ఎస్ ఐ రంగడు యాదవ్ తెలిపిన వివరాల మేరకు ఇరు వర్గాల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానమునకు కూరగాయల తరలింపు



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయల చెరువు గ్రామం నుండి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానవనకు శుక్రవారం రైతులు కూరగాయలను వాహనంలో తరలించారు. ప్రతి సంవత్సరం చందన లక్ష్యం పల్లి గ్రామానికి చెందిన రైతు రమణారెడ్డి తన తోటి రైతులతో కలిసి ఇలా వివిధ దేవస్థానాలకు కూరగాయలను తరలిస్తారని ఇలా దాదాపు పది సంవత్సరాల కాలం అవుతోందని రైతులు తెలిపారు. గత సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానాలకు భారీ వాహనంలో కూరగాయలను తరలించినట్లు రైతులు తెలిపారు. మిర్చి టమాట దోస వంకాయ కరివేపాకు తదితర కూరగాయలతో పాటు ఆకుకూరలను కూడ భారీ వాహనంలో తరలించారు. స్థానికంగా ఉన్న తాడిపత్రి యాడికి రాయలచెరువు గ్రామాలలోని వృద్ధా, అనాథ ఆశ్రమాలలో ఈ కూరగాయలను పంపిణీ చేసిన అనంతరం భారీ వాహనంలో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానమునకు కూరగాయలను తరలించారు. రైతు రమణారెడ్డి నకు తమ్మినేని సత్యనారాయణ బనగానపల్లి, నరసింహులు హిందుస్థాన్ పెట్రోలియం వారు సహకరించినట్లు ఆయన తెలిపారు.

## నూతన తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడీపి నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల తహశీల్దార్‌గాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోహన్‌కుమర్‌ను అక్కంపల్లి పంచాయితీ సదాశివన్ కాలనీ టిడిపి నాయకులు గురువారం పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నూతన తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటనారాయణ, వెంకటేష్ నాయక్, లక్ష్మానాయక్, బాబావలి, వేణు, అంజి, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ఎన్‌పి కుంట, గాండ్లపెంట,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

## పుట్టపర్తిలో హొటళ్ల తనిఖీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణంలో నిర్వహిస్తున్న హొటళ్లను మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణం లోని మెయిన్ బజార్ లో ఉన్న పలు హొటళ్లోకి వెళ్లి ఇడ్లీ వండడానికి సిద్ధంగా ఉన్న పాత్రలపై ప్లాస్టిక్ పొరలను వాడడానికి సిద్ధం చేసినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ కు బదులు పలచటి దుస్తులు వాడాలని హొటల్ యజమానికి సూచించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం అన్నారు. అనంతరం దుకాణాల వద్దకు వెళ్లి వ్యర్థ పదార్థాలు రోడ్లపై వేయకూడదని మున్సిపల్ అధికారులు ఇచ్చిన చెత్తబుట్టలలో తడి చెత్తకు పొడి చెత్తకు వేరువేరు బుట్టలు ఇచ్చామని వాటిలో వేసి మున్సిపల్ కార్మికులకు సహకరించాలని కమిషనర్ తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు సత్యసాయిబాబా సమాధి దర్శనార్థం వస్తుంటారని, వారికి ఆటంకాలు కలిగించకూడదని ఆయన తెలిపారు. హొటల్ నిర్వాహకులు, దుకాణదారులు రోడ్లపై ఇష్టానుసారంగా వ్యర్థ పదార్థాలు వేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# వైద్యవిద్య ప్రైవేటీకరణ సరికాదు..

**– మెడికల్ కళాశాలలో నడపలేమని ఎన్ఎంసికి ప్రభుత్వం లేఖ రాయడం దౌర్భాగ్యం..**

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వైద్యవిద్య ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ అన్నారు. సోమవారం స్థానిక రాష్ట్ర వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు సిద్ధూ, నగర అధ్యక్షులు భీమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం విద్యా వ్యాపారీకరణకు శ్రీకారం చుట్టిందన్నారు. వైద్య విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని రాష్ట్రవ్యాప్తంగా 12 ఎంబిబిఎస్ కళాశాలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యే రాష్ట్రంలో వైద్య శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మూసివేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నీట్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పరమేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు సోము, శశి కుమార్, వినోద్ కుమార్, చంద్ర, శివ, గణేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో విధులకు హాజరుకాని వైద్యులపై చర్యలు తీసుకోండి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విధులకు సకాలంలో హాజరుకాకుండా, ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని సర్వజన ఆస్పత్రి సూపరింటిండెంట్ వెంకటేశ్వర్‌రావుకు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని నలుమూలల నుండి జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రజలు వస్తారని, అయితే వైద్యులు సకాలంలో హాజరుకాకపోవడంతో గంటల తరబడి ప్రజలు నిరీక్షిస్తున్నారని, మధ్యాహ్నం గడువు ముందే వెళ్లిపోతున్నారని, దీని వల్ల ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని వివరించారు. ఆయా విభాగాల్లో కనీసం డ్యూటీ నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలు కానీ ఫోన్ నెంబర్లు అక్కడ లేకపోవడం వల్ల ఎవరికి ఫోన్ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. డ్యూటీ నిర్వహిస్తున్న వైద్యులు ఆ సమయంలో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారని, ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూపరింటిండెంట్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, సహాయ కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా నాయకులు దేవేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోండి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ సూచించారు. అనంతపురం రూరల్–5 సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మసోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సూపర్వైజర్ జయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు బరువు ఎత్తు కొలతలు వేయించారు. గర్భిణులు తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆకుకూరలు కూరగాయలు కూర విరివిగా వాడాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పాలు, కోడిగుడ్లు, బాలామృతం తదితర పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సూచించారు. రక్తహీనతను అధిగమించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గౌతమి, చంద్రకళ, మాధవి, ఆయా ఈశ్వరి, ఆశ వర్కర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కదిరి ఆర్టీవోగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ..



కదిరి, మేజర్ న్యూస్: కదిరి ఆర్టీవో గా శుక్రవారం ఆ కార్యాలయంలో జె. శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురంలోని డిటిసి కార్యాలయం నందు పరిపాలన అధికారిగా ఉంటూ పదోన్నతి పై కదిరి ఆర్టీవో గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఆర్టీవో జె శ్రీనివాసులుకు రాయలసీమలోని అనేకచోట్ల చేసిన అనుభవంవుంది. బాధ్యతలు చేపట్టిన ఆర్టీవో కు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# నేడు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వార్షిక మహాసభలు ప్రారంభం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర 17వ వార్షిక మహాసభలు అనంతపురంలో నేడు ప్రారంభమవుతున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్ తెలియజేశారు.నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న జీ.ఆర్. ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈ వార్షిక మహాసభలకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్,విశిష్ట అతిథులుగా ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,ప్రొఫెసర్ బి.అనిత హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. 14వ తేదీ ఉదయం ప్రారంభ సభకు కీలక ఉపన్యాసకులుగా ఆస్ట్రో ఫిజీషియన్ సవ్యసాచి చటర్జీ హాజరవుతారని ఆయన తెలిపారు.వీరితో పాటుగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ్ రావు, మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం,జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు తమ సందేశాలు ఇస్తారని అన్నారు రెండు రోజులపాటు జరుగుతున్న ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి 400 మంది దాకా ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

# నామకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఛత్రం గ్రామంలో ఉన్న టీడీపీ నాయకుడు శివరామ కృష్ణా రెడ్డి కుమారుడి నామకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ టీడీపీ ఎమ్మెల్యే ఈరన్న, తనయుడు డాక్టర్ సునీల్ హాజరైనారు. అనంతరం శివరామ కృష్ణా రెడ్డి వారికి శాలువా కప్పి,పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆదినారాయణ , అశ్వత్థమప్ప , మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్ , తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు రాజగోపాలప్ప , హనుమతె గౌడ్, నరేష్, శినప్ప, ప్రకాశ్, ఉదయ్ కిరణ్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్

**– 9వేల నగదు,5సెల్ ఫోన్లు స్వాధీనం**



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ సమీపంలో పేకాట ఆడుతున్న 5మందిని అరెస్ట్ చేసి శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. పక్కా సమాచారం మేరకు క్రాసింగ్ సమీపంలోని పాత భవనంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని గమనించి వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 9వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనం,5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలియజేశారు.వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలియజేశారు.

# ఐదవ రోజు కొనసాగిన నర్సుల నిరసన




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో 5వ రోజు నర్సుల నిరసన కార్యక్రమం కొనసాగింది. తమను రెగ్యులరైజ్ చేయాలంటూ డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా కొనసాగుతున్న నర్సుల నిరసన శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 115 ను వెంటనే రద్దు చేయాలని తమకు న్యాయం చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ తమ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. తమకు తీవ్ర అన్యాయం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి మణికంఠ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయ సాధనకు కృషి

**– సిపిఎం మండల కార్యదర్శి శివన్న – ఆయన మృతికి ఘన నివాళులు**



తనకల్లు, మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతా రాం ఏచూరి మృతి బాధాకరమని, ఆయన మృతికి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని సిపిఎం మండల కార్యదర్శి శివన్న పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శివన్న మాట్లాడుతూ సీతా రాం ఏచూరి కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసినట్లు కొన్ని ఆదారు ఆయన ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శివన్న, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వివి రమణ, ఎస్వీ రమణ, సిఐటియు నాయకులు ఒంటెద్దు వేమన్న, వ్యవసాయ కార్మిక సంఘం శ్రీనివాసులు, సిఐటియు డ్రైవర్ సంఘం నాయకులు నాగేంద్ర, భవన నిర్మాణ కార్మికులు శ్రీనివాసులు, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో నిండుకున్న సోమలాపురం సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం

## – పచ్చదనాన్ని పెంచడంలో వసతి గృహాధికారి ఎం. శ్రీనివాసులు చొరవ ప్రశంసనీయం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ మండలంలోని సోమలాపురం వసతి గృహాన్ని పచ్చని చెట్లతో, పచ్చని పైర్లతో ఆహ్లాదానాన్ని వాతావరణం నెలకొల్పడం జరిగింది. ఈ ఆహ్లాదానాన్ని నెలకొల్పడంలో ఆ వసతి గృహ అధికారి ఆయనే ఎం. శ్రీనివాసులు చొరవ పట్టుదల ప్రశంస నీయమని పలువురు కొని యాడు తున్నారు. ఇలా 2018 నుంచి ఆయన పట్టుదలకు ఈ పచ్చదనమే నిదర్శనం. ఎక్కడ కూడా ఒక పేపర్ కూడా కనిపించని క్లీన్ అండ్ గ్రీన్లో భాగంగా తన వంతు సహకారంగా విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ వసతి గృహాన్న అందంగా అలుముకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని పలువురు మాట్లాడుతూ ఎం శ్రీనివాసులు. చొరవ తోనే ఇదంతా పచ్చదనం పైరాలాతో నిండుకుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రభుత్వ వసతిగృహాన్ని అందంగా అలము కున్న ఈ వసతి గృహాన్ని చూసి పలువురు ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్తులంటున్నారు.హీరేహాళ్ మండలంలో ని సోమలాపురం వసతి గృహాన్ని ఇంతటి పచ్చదనాన్నితో, పైర్లతో కమ్మేస్తున్న ఈ నందన వనానికి జోహార్లు అంటూ పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడ వసతిగృహ అధికారిక పని చేస్తున్న ఎం. శ్రీనివాసులు గత ఆరేళ్లుగా నిర్విరామంగా, ఎనలేని కృషి చేస్తున్న ఆ వసతిగృహ అధికారికి ఎన్నో అవార్డులు, జిల్లా కలెక్టర్ తో నుంచి ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రతి గృహ అధికారి డిఫరెంట్ ఏ వేరు అంటూ ఆయన చేతుల్లో పని మాత్రమే చూపిస్తాడంటూ పలువురు ప్రశం సిస్తున్నారు. వసతి గృహాధికారి శ్రీనివాసులు పొగడ్తలకు పొంగి



పోడు, అనే నానుడి ఆయనకు కరెక్టుగా సరిపోతుంది. ఏ కష్టం వచ్చినా తన సొంత నిధులతోనే చేపించే సత్తా గల ఆ వసతి గృహాధికారి చైతన్యం పరవ లేనిది అనే విద్యార్థులు, గ్రామ స్తులు పొగడ్తలతో ముంచెత్తుతు న్నారు. ఇలా పచ్చని పేర్లతో విద్యార్థుల కోసం పచ్చటి పైర్లను కమ్మేస్తున్న ఆ వాతావరణం తలపిస్తున్న ఆ వసతిగృహ ఎక్కడో లేదండోయ్ హీరేహాళ్ మండలంలోని సోమలాపురం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం అక్కడ కలదు. ఇంత అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ఆయనకు పబ్లిసిటీతో పనిలేదు ఎక్కడ కూడా ఆయన ఇలా అవార్డులు తెచ్చుకున్నట్లు కూడా బయటకు చెప్పుకోడు అందుకే ఆయనను ఎం. శ్రీనివాసులు అంటారు. ఈ వసతి గృహ అధికారి ఉన్నంతవరకు పచ్చటి పైర్లను పరిశుభ్రతను, కాపాడగలిగే శక్తి సమర్థత ఉందని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.

# ఐఆర్ కోసం ఉద్యోగులు ఎంతకాలం ఎదురుచూడాలి..?

## – ఉద్యోగులకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి – ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్ర సాద్ రెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యా యులకు 30 శాతం మధ్యంతరభృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టియు జిల్లా అధ్య క్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలోఉపాధ్యాయుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులం దరికీ ఐఆర్ ప్రకటిం చాలని, అలాగే గత ప్రభుత్వం నియమిం చిన 12వ పిఆర్సి కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితి లోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా కొత్త పిఆర్సి అమలుకు కొంత సమయం తీసుకుంటున్నందున, ఈ లోపు ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐ.ఆర్) ని ప్రకటించే ఆనవాయితీ ఉందని, వాస్తవానికి 12వ పిఆర్సి 1.7.2023 నుండి అమలు చేయాలని కానీ ఇంతవరకు అమలు కాలేదని తెలిపారు. ఇప్పటికే సంవత్సరం ఆలస్యమైందని,ఈ విధంగా ప్రతి పిఆర్సి అమలు ఆలస్యమౌ తున్నందున ఉద్యో గులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. 11వ పీఆర్సీ అమలు సంద ర్భంలో జరిగిన నష్టాన్ని, లోపాలను ఈ పీఆర్సీ లో సరిదిద్ది న్యాయం చేస్తారని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదురుచూ స్తున్నారని తెలిపారు. ఎస్టియు జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ దీర్ఘకా లికంగా పెండింగ్లో ఉన్న పీఎఫ్, డి ఎ, ఏపీజీఎల్ఐ, ఆర్జిత సెలవుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 117 జీవోను రద్దు చేయాలని, సిపి ఎస్, జిపిఎస్ విధానా న్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాప్లను రద్దు చేసి ఉపాధ్యా యులను బోధనకు పరిమితం చేయాలని, పని సర్దుబాటు ప్రక్రియలోని అసంబ ద్ధాలను తొలగించా లని,1998, 2008 డిఎస్సి ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవి విరమణ వయసు పెంచి రెగ్యులర్ ప్రాతిపదికన నియా మకం చేపట్టాలని, కేజీబీవీ టీచర్లకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఎస్టియు జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, మురళి, శివయ్య, సందీప్ , రహీం, గోవర్ధన్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, షఫీ, లాలూ సాబ్, ముషీర్ అహమ్మద్, ప్రసాద్ ,వరలక్ష్మీ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ నేతకు ఘన నివాళులు..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కమ్యూనిస్టు ఉద్యమ నేత ఇక లేరన్న సంగతి తెలిసిన కార్మిక సంఘాలు ఆయన మృతి జీర్ణించుకోలేకపోతున్నాయని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కార్మిక లోకానికి తీరని లోటని తెలిపారు. పుట్టపర్తి సిపిఎం కార్యాలయం ముందు సిపిఎం జెండాను క్రిందికి దించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. గడ్డు పరిస్థితుల్లో సైతం పార్టీ కోసం ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని ,విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో పార్లమెంటేరియన్ గా ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్యాలయం ముందు ఫ్లాగ్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించామని అనంతరం ఆయన మృతికి సంతాపం తెలియజేసి నివాళులు అర్పించడంతోపాటు, జిల్లాలో మూడు రోజులు పాటు పార్టీ కార్యకలాపాలను రద్దు చేసి సంతాప దినాలుగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఎస్ వెంకటేష్, షాకే వెంకటేష్, ఫక్రుద్దీన్, బాబా,ఆఫీస్ బేరర్ సిద్దు పాల్గొన్నారు.



# నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రాంనగర్ నారాయణ పాఠశాలలో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవ్వా తాతల నడవ గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిం చారు. వృద్ధులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యా యులతో కలిసి సురక్ష ఆశ్రమానికి వెళ్లి వారికి దుప్పట్లు తినుబండారాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బాల్యం నుండి ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా పిల్లల్లో నైతిక విలువలు పెంపుతాయి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హనుమంత్ రెడ్డి, ఏవో నయాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్దుబాటా... చెడబాటా..?

## – ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రం లో విద్యార్థుల శ్రేయస్సు ను దృష్టి లో ఉంచు కొని అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులను ఉన్నత, ప్రాథమికొన్నత పాఠశాలలకు సర్దుబాటు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇస్తే కొంత మంది మండల విద్యాశాఖ అధికారులు ఆ ఉత్తర్వులను బేఖాతారు చేస్తూ అర్హతలు లేని టీచర్ల ను బలవంతంగా ఉన్నత పాఠశాల లకు సర్దుబాటు చేయడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విమర్శించారు. ప్రస్తుతం జరిగిన సర్దుబాటు వల్ల తమకు సంబంధం లేని సబ్జక్ట్ ను టీచర్లు ఎలా బోధిస్తారని ప్రశ్నించారు. ఈ సర్దుబాటు టీచర్లకు, విద్యార్థులకు తలనొప్పిగా మారిందని అన్నారు. సర్దుబాటు జరిగిన తర్వాత మిగిలిన సెకండరీ గ్రేడ్ టీచర్లను అదే పాఠశాలకు పంపకుండా మండల విద్యాశాఖ అధికారులు బలవంతంగా ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేసారని కొందరు టీచర్లు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఈ సర్దుబాటు ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయని విద్యాశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.



# ప్రజాసేవలో డాక్టర్ ముక్తీయార్‌బాష

## – పేద విద్యార్థులకు చేయూత – అభాగ్యులకు అండగా నిలుస్తున్న ముక్తియార్ భాష

తనకల్లు, మేజర్ న్యూస్: తాను పుట్టిన గ్రామం లో రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆ గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన నేను న్నానంటూ ముందు కొస్తున్న నాయకుడు డాక్టర్ ముక్తియార్ భాష బయాజి అని గ్రామస్తులు కొనియాడుతున్నారు. మండల పరిధిలోని పెద్దపల్లికి చెందిన డాక్టర్ ముక్తీయార్ భాష బయాజి బిజెపి నాయకుడిగా, భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫియన్స్ బోర్డు మెంబర్ గా కొనసాగుతున్నారు. తన సొంత గ్రామం రుణం తీర్చుకోవాలని ఇక్కడి గ్రామ ప్రజలకు పలు సేవా కార్యక్రమా లు నిర్వహించు తున్నాడు. పెద్దపల్లి నుండి చాకివేల వరకు సరైన దారి లేకపోవ డంతో ఐదు లక్షలు సొంత నిధులతో వేయించడం జరిగింది. అలాగే మల్లిరెడ్డిపల్లి నుండి కందుకూరు వరకు మూడు లక్షల రూపాయలతో మట్టి రోడ్డు, అలాగే మరో మూడు లక్షలు ఖర్చు పెట్టి పలు గ్రామాలకు లింకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి సంవ త్సరం శ్రీరామ నవమికి గ్రామస్తులం దరికీ వస్త్రాల అందిస్తున్నారు. అలాగే గుర్రం బైలు గ్రామంలో రామాలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు. మల్రెడ్డిపల్లి, పెద్దపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన ఇద్దరికీ వారి కుటుంబానికి 60వేలు ఆర్థిక సాయం అందజేశారు. రతినే నాయక్ తండా కి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థికి ఆర్థిక ఇబ్బందులు రావడం తో చదువు మానేస్తుం డగా ఈ విషయం రవీంద్రనాయక్, సుధాకర్ నాయక్ లు ముక్తీయార్ భాషకు తెలపగా వెంటనే స్పందించి శుక్రవారం ఆ విద్యార్థి చదువు కోసం 25 వేల రూపా యలు తక్షణ సాయం అందించారు. ఇలా మరి ఎన్నో సేవా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ ముక్తీయార్ భాషా కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# హరీష్ పాఠశాలలో ఘనంగా హిందీ భాష దినోత్సవం

కదిరిటౌన్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధి లోనిఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో హిందీ భాష దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శుక్రవా రం హిందీ భాష దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ 1949 సంవత్సరం లో సెప్టెంబర్ 14న హిందీ భాషను జాతీయ భాషగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కబీర్దాస్, తులసీదాస్, మీరాబాయి, ప్రేమ్ చంద్ లాంటి గొప్ప కవులు హిందీ భాషలో రచనలు, పద్యాలు రచించి ప్రపంచానికి మంచి సందేశం ఇచ్చారని పేర్కొ న్నారు. ప్రతి విద్యార్థి హిందీ భాషపై పట్టు సాధించాలని చెప్పారు. తొలుత హిందీ మహా కవుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, గీతాలు, అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

**– ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఏ,బీ,సీ,డి వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ డిమాండ్ చేశారు.శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలో ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చట్టాలను వెంటనే అమలులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే వారు సాధించేదేమీ లేదని, షెడ్యూల్డ్ కులాల్లోనే తాము ఇతరులతో కలవడానికి ఇష్టపడటం లేదని చెప్పినట్లు అవుతుందని, రాష్ట్ర హోం మంత్రి అనిత జిల్లా పర్యటనలు చేస్తూ పోలీసులను అప్రమత్తం చేస్తూ చట్టాలు సక్రమంగా అమయ్యేల చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరవకొండ రాజు,రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి



హెచ్, అక్కులప్ప, అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి ,జిల్లా ఉపాధ్యక్షులు డిటి ప్రాజెక్ట్ గోవిందు, కళ్యాణ దుర్గం నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణమూర్తి, మండల అధ్యక్షులు జెన్ని సురేష్ బాబు, నాయకులు కౌకుంట్ల రవి మాదిగ, రాంపురం చెన్నప్ప,నాయకులు ఓబన్నమాదిగ, సీర్పి శ్రీనివాసులు, మోరేపల్లి ఎల్లప్ప,పులికల్లుడీలర్ తిప్పన్న,విజయ్ కుమార్, బొబ్బర్లపల్లి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సహకారంతో పోలీసులకు అల్పాహారం విందు

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమానికి బందోబస్తు కు విచ్చేసిన దాదాపు 1000 మంది పోలీసు సిబ్బందికి అల్పాహారం విందు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకున్న క్రైస్తవులు, ఈ సందర్భంగా హిందూపురం పట్టణం లోని సిఅండ్ఐజి చర్చ్ ప్రాం



గణంలో ఎస్ డి జి ఎస్ కళాశాల( ఎంబీఏ) నాగేంద్ర కుమార్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, చర్చ్ కమిటీ సభ్యులు మనోజ్ మింటూ, అబ్రహం, శ్యాంబాబు తదితరుల ఆర్థిక సహకారంతో 1000 మంది పోలీసు సిబ్బందికి అల్పాహారం ఏర్పాటుచేసి తమ దాతృత్యాన్ని చాటుకున్నారు. ఎంతో దృడ సంకల్పంతో మంచి రుచికరమైన అల్పాహారం అందించడం హర్షించదగ్గ విషయమని పలువురు పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ విజయకుమార్ ,బన్నీ, స్టోర్ మూర్తి, సైమన్ ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రసకందాయంలో అటల్ బిహారి వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్డిటి మైదానంలో 9వ రోజు కూడా శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రతిస్పర్థాత్మకంగా కొనసాగాయి. శుక్రవారం జరిగిన మూడు మ్యాచ్లో ఆరు జట్లు వారి జట్లు పాల్గొన్నాయి.మొదటి మ్యాచ్ ఉజ్వల్ హిందూపూర్ టీం కి ఇండియన్ 11 కెటిసి టీం మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో ఉజ్వల్ హిందూపూర్ టీం మీద ఇండియన్ 11 కెటిసి టీం 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్ మేడపురం కింగ్స్ టీం కి స్టార్ 11 టీం కి మధ్య జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్లో మేడపురం కింగ్స్ టీం మీద స్టార్ 11 టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.మూడవ మ్యాచ్ ఎగ్ రైస్ పిటిపి టీం కి ఇండియన్ 11 కెటిసి టీం మధ్య జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్లో ఎగ్ రైస్ పిటిపి టీం మీద ఇండియన్ 11 కెటిసి టీం 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.
ఈ 3 మ్యాచుల్లో తమ ప్రతిభను చూపిన ఇండియన్ 11 కెటిసి టీం గణేష్ రాయ్ కి రెండుసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది, స్టార్ 11 టీం గోవర్ధన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.




అనంతరం ఇండియన్ 11 టీం కి స్టార్ 11 టీం కి 16వ తారీఖు అనగా సోమవారం ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. ఈ కార్యక్రమంలో మంత్రి గారి కార్యాలయ ఇంచార్జ్ హరీష్, మంత్రి పిఏ మల్లికార్జున, విశ్వనాథ్, బిజెపి నాయకులు బిల్లి శీన, నందా నాయక్, మిర్యాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ గర్భవతులకు వైద్య పరీక్షలు

**పరిగి, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష పథకం కింద మండలంలోని 48 మందికి గర్భిణులకు వైద్య పరీక్షలను శుక్రవారం డాక్టర్ నవీన



నిర్వహించారు. గర్భిణుల కు రక్త పీడన, మధుమేహ, హృదయ స్పందన పరీక్ష, బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్ పరీక్షలు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత స్కానింగ్ కొరకు నలుగురు ఇతర ఆస్పత్రులకు ఒకరిని పంపించడం జరిగిందని, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ పోషక విలువలు ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గర్భిణులందరూ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేయించుకోవాలని వారికి సూచించారు. దివ్య ఎడ్యుకేషనల్, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు రోజులు ఉచిత భోజనం పంపిణీ : శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు 2018 సంవత్సరం నుంచి స్థానిక దివ్య ఎడ్యుకేషనల్ మరియు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రావు భోజన సౌకర్యం కల్పించారు. ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు సార్లు నెల నెల పరీక్షల కోసం సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మంచి భోజనం అందిస్తున్నారు. నాణ్యమైన భోజనం అందించిన దాతలకు ఆసుపత్రి సిబ్బంది. స్థానికులు అభినందనలు తెలిపారు.

# క్రీడలతోనే శారీరక ధృడత్వం..





**ధర్మవరం మేజర్ న్యూస్:** క్రీడలు శారీరక దృఢత్వమును పెంచుతూ చక్కటి ఆరోగ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథరావు, నాగేంద్ర, నారాయణస్వామి, ప్రతాప్ సరళ లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో అథ్లెటిక్స్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ విజేతలైన వారిని నియోజకవర్గస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అండర- 14 బాలురు 100 మీటర్స్ లో ప్రథమ స్థానం లో మహమ్మద్ ఆసిఫ్, ద్వితీయ గౌతమ్, షార్ట్ పుట్ లో ప్రథమ స్థానం లో మహమ్మద్ ఆసిఫ్, ద్వితీయ లో మల్లికార్జున హై జంప్ లో ప్రథమ లో విక్రాంత్, ద్వితీయ స్థానం లో అఫ్జల్ మొహర, అండర్-17 లో బాలురులలో హై జంప్ ప్రథమ స్థానం లో కిరణ్ కుమార్, ద్వితీయ స్థానం లో లక్ష్మీనరసింహ, షార్ట్పుట్లో ప్రథమ స్థానం లో రోహిత్, ద్వితీయ స్థానం లో రామ్ తేజ, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం లో కృష్ణ తేజ, ద్వితీయ స్థానం లో జయంత్, అండర్- 14 బాలికల విభాగంలో నూరు మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం లో శాలిని, ద్వితీయ స్థానం లో గోపీచందన, డిస్కు త్రోలో ప్రథమలో మౌనిక, ద్వితీయ లో జోష్ణ, అండర్ -17 బాలికల విభాగంలో నూరు మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం లో వైష్ణవి, ద్వితీయ స్థానం లో నవ్య, డిస్కు త్రోలో ప్రథమ స్థానం లో దాత్రి రెడ్డి, ద్వితీయ స్థానం లో స్పందన రావడం జరిగిందని తెలిపారు. ఈ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన వారు తదుపరి జరిగే నియోజకవర్గ సాయి క్రీడల్లో పాల్గొంటారని వారు తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానంలో వచ్చిన క్రీడాకారులకు ఫిజికల్ డైరెక్టర్లు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగేంద్ర, నారాయణస్వామి, సరళ, పద్మ ,మల్లేష్, ప్రతాప్, అశోక్, వెంకటేష్ , పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత



అమడగూరు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏ ఈ చంద్ర నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కదిరి సమీపంలోని కు టాకుల్ల వద్దనున్న 132/33 విద్యుత్ సబ్ దేశంలో మరమత్తులు కారణంగా విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. మండల ప్రజలు, రైతులు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

# గంగమ్మ ఒడిలోకి బొజ్జ గణపయ్య

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం నందు ఏర్పాటు చేసిన శివపుత్ర వినాయక సేవ సమితి సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి వేడుకల్లో స్వామివారికి ఏడు రోజుల పాటు వివిధ రకాల అలంకరణతో ధూప దీప నైవేద్యాలతో పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏడవ రోజున బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి తీర్చే ముందు ఉదయం నుండి విఘ్నేశ్వరునికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారిని ట్రాక్టర్ పైన చిలమత్తూర్ పురవీధుల గుండా ఊరేగిస్తూ మరియు విగ్నేశ్వరుని ఊరేగింపు కార్యక్రమంలో డీజే శబ్దాలకు పిల్లలు కేరింతలు వేసి చిందులు వేస్తూ జై గణేష బాయ్ బాయ్ గణేశ అంటూ వినాయకుని నిమగ్న కార్యక్రమం నిర్వహించారు.



# అర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రామారావు

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణలోని పోలీసు స్టేషన్ వద్ద శుక్రవారం పట్టణ సీఐ గా రామారావు పదవి బాధ్యతలు చేపట్టారు. భాధ్యతలు స్వీకరించిన ఆయనను స్థానిక ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండు



మల,రాష్ట్ర కార్యదర్శిశ్రీనివాస్ మూర్తి ఆయనను మర్యాధ పూర్వకంగా కలిశారు.అనంతరం వారు ఆయనకు పుష్ప గుచ్ఛం అందచేసి, శుభాకాంక్షలు తెలిపారు .

# పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ

పరిగి, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం కోడిగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికై రూ.15 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని పరిగి కోడిగేపల్లి మండల పంచాయతీ పరిధిలోని నాయకులు, అధికారులతో కలసి భూమిపూజ చేసిన అనంతరం పరిగి మండలం కేంద్రంలో నూతన అంగనవాడి కేంద్రంను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో హసీనా సుల్తానా, ఎంపీడీవో సరస్వతి, మారుతి ప్రసాద్, మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి, హనుమయ్య, సంజీవరాయప్ప, ఊట్కూరు నాగరాజు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## క్రీడలలో పీవీఎస్ విద్యార్థుల ప్రతిభ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్కూల్ గేమ్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో స్థానిక పీవీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14, అండర్ 17 బాలుర విభాగం లో నిర్వహించిన ఖోఖో క్రీడలలో విజేతలుగా, అండర్ 17 విభాగం కబడ్డీలో రన్నర్స్ , చెస్ పోటీలలో విన్నర్స్ గా, హాయ్ జంప్ లో ప్రథమ స్థానం సాధించారు. అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్లో ద్వితీయ స్థానం, అండర్ 17 బాలికల విభాగంలో నిర్వహించిన ఖోఖో క్రీడలో విన్నర్స్ గా నిలిచారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులు పాఠశాల చైర్మన్ పీవీఎస్ నాయుడు, పిఈటి జ్యోతి అభినందించారు.



## సీతారాం ఏచూరికి నివాళి అర్పించిన సిపిఐ నాయకులు

తాడి పత్రి మేజర్ న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం తుది శ్వాస విడిచారు. ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణ పరిధిలోని రంగప్ప కాలనీ లో సిపిఐ నాయకులు సిపిఐ కార్యాలయం నందు సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం ఆయన ఉద్యమ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి. రంగయ్య, మండల కార్యదర్శి నాగ రంగయ్య, కౌలు రైతుసంఘ జిల్లా అధ్యక్షులు వి.టి రామాంజనేయులు పాల్గొన్నారు.



## లెదర్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

### – శిక్షణ పొంది అర్హులైన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని రాచేపల్లి సమీపంలోని లెదర్ ఫ్యాక్టరీని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.అనంతపురం ఆర్డీఓ వసంత బాబు, శింగనమల తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ నిర్మలా కుమారి మరియు శింగనమల మండల టిడిపి కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో లెదర్ ఫ్యాక్టరీని పరిశీలించడం జరి గింది. కొన్నేళ్లగా మూతపడి ఉన్న లెదర్ పరిశ్రమ భవనాన్ని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తరపున 43 ఎకరాలలో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీ నందు ఎంతోమంది ఎస్సీలు శిక్షణ పొంది ఉన్నారని తెలియజేశారు. అనివార్య కారణాలతో ఈ ఫ్యాక్టరీ మూతబడిం దని తెలియజేశారు. ఈ ఫ్యాక్టరీని తిరిగి పునః ప్రారంభిస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వాల లోని ఎమ్మెల్యేలు కనీసం ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు.ఎన్డీఎ ప్రభు త్వం ఆధ్వర్యంలో తోళ్ళ పరిశ్రమను తిరిగి లెదర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.లెదర్ ఫ్యాక్టరీ నందు శిక్షణ పొంది సర్టిఫికెట్స్ ఉన్న అర్హులైన వారందరికీ ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం కింద రుణ సౌకర్యం కల్పించి,స్వయం ఉపాధితో అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు.









## గణేష్ నిమజ్జన శోభాయాత్రలో యోగి నారాయణ సేవా సమితి అన్న సమర్పణ

హిందూపురం మేజర్ న్యూస్: సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి హిందూపురం వారి ఆధ్వర్యంలో శుక్రవారం గణేశ నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా 4000 వేల మందికి అన్న సమర్పణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమన్ని సద్గురు యోగినారాయణ సేవాసమితి ప్రెసిడెంట్ రవిశంకర్,ఎస్ఆర్ బద్రీనాథ్,ఎస్సార్ మహేష్ కుమార్,ఉమేష్ లు ఏర్పాటు చేయడం జరిగింది.

## పౌష్టిక ఆహారంతో సుఖప్రసవం..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పౌష్టిక ఆహారంతోనే సుఖ ప్రసాదం సాధ్యమని అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ తెలిపా రు. శుక్రవారం నగరం లోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసో త్సవ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు పౌష్టిక ఆహారం తీసుకో వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్ర మాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరి గా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆహారాన్ని తప్పనిసరిగా క్రమం తప్పకుండా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య పరీక్షలు చేసుకుని బిడ్డ స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు (45) అనే వ్యక్తి శుక్రవారం తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఇరుగు పొరుగువారు గమనించి పోలీసు లకు సమాచారం చేరవేశారు. విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. శ్రీనివాసులు మృతిపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాలు సేకరన

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మండల కేంద్రంలో శుక్రవారం వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. సిపిఐ కార్యకర్తలు హుండీలు చేత ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు ప్రజలనుంచి విరాళాలు సేకరించింది. అడిగిన వారంతా లేదనకుండా తమకు తోచిన సహాయాన్ని హుండీలలోకి వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎ.నాగరంగయ్య, నారాయణ రెడ్డి,చిన్న కుళ్ళాయప్ప,ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.




BCCI
DULEEP